Follow: @ANNTELUGU

10-08-2025

# మహా పత్రిక

ANN తెలుగు

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 247 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## భారత్ ఓపిక పడితే.. ట్రంప్ పేకమేడ కూలడం ఖాయం

### అమెరికన్ ఆర్థికవేత్త ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ

మహా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ వార్‌పై స్వదేశంలోనూ వ్యతిరేకత ఎదురవుతోంది. ఈ సుంకాల వల్ల అమెరికా ప్రజలకే ఎక్కువ నష్టం వాటిల్లనుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టీవ్ హాంకీ కూడా ఇదేవిధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సుంకాల పేరుతో ట్రంప్ కడుతున్న పేక మేడ త్వరలోనే కూలిపోతుందని దుయ్యబట్టారు. అప్పటివరకు భారత్ ఆయన జోలికి వెళ్లకపోవడమే మంచిదని సూచించారు. 'సుంకాలపై ట్రంప్ నిర్ణయాలు పూర్తిగా అర్థరహితం. ఇక్కడో విషయం చెప్పాలి. 'తనను తాను నాశనం చేసుకునే శత్రువు జోలికి వెళ్లకపోవడమే మంచిదనేది నెపోలియన్ మాట. ఇప్పుడు ట్రంప్ కూడా ప్రపంచదేశాలతో వాణిజ్య యుద్ధాలు చేస్తూ తనను తానే నాశనం చేసుకుంటున్నారని అనిపిస్తోంది. భారత్ విషయానికొస్తే.. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్రమోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ కొంతకాలం ఓపిక పట్టి ఎదురుచూడాలి. ఎందుకంటే ట్రంప్ పేకమేడ త్వరలోనే కూలిపోతుంది'' అని ఆ ప్రొఫెసర్ అభిప్రాయపడ్డారు.

**టాప్ న్యూస్**

## పాలిటిక్స్‌కు గుడ్ బై

- కాలేజీలు నడుపుకుంటూ ప్రజాసేవ చేస్తా.. ఇదే లాస్ట్ టర్మ్
- ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అన్ని పదవులు చూసిన
- మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలనం



02

## మహేశ్ సినిమాపై రాజమౌళి కీలక ప్రకటన


- ఈ ఏడాది నవంబర్‌లో భారీ అప్‌డేట్




02

## టైం డేట్ చెప్పు కేటీఆర్

- ట్యాప్ చేయలేదని ప్రమాణానికి సిద్ధమా?
- మావోల పేర్లతో మా ఫోన్లను ట్యాప్ చేశారు
- సొంత సోదరి కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పింది వాస్తవం కాదా
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖనూ తప్పుదారి పట్టించారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్



02






### ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్

- వారం రోజుల్లో జిల్లాలోని అన్ని కార్యాలయాల వివరాలు పంపాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

02

# తెలంగాణకు ఎన్టీపీసీ గుడ్ న్యూస్

## రూ.80 వేల కోట్ల భారీ పెట్టుబడులకు రెడీ

సీఎం రేవంత్ తో ఎన్టీపీసీ చైర్మన్ గురుదీప్ సింగ్ బృందం భేటీ

హిమాయత్ సాగర్ వద్ద ఓఆర్ ఆర్ పై గేట్ వే ఆఫ్ హైదరాబాద్

బాపూఘాట్ గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే ఎత్తయిన ఐకానిక్ టవర్



**హైదరాబాద్, మహా :** తెలంగాణకు ఎన్టీపీసీ పెద్ద గుడ్ న్యూస్ చెప్పింది. విద్యుత్ ఉత్పత్తి రంగంలో దేశంలోనే అగ్రగామి అయిన ఎన్టీపీసీ.. తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు సన్నద్ధమైంది. సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నాయకత్వంలోని ప్రతినిధుల బృందం సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం రేవంత్ నివాసంలో జరిగిన ఈ భేటీలో తమ భవిష్యత్ ప్రణాళికలను సింగ్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులపై దాదాపు రూ.80,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఎన్టీపీసీ తెలిపింది.

మిగతా 2లో

## జనహిత పీసీసీ చీఫ్ పాదయాత్రే

- 23 నుండి సెకండ్ ఫేజ్.. సీఎం రేవంత్ కు, నాకు గ్యాప్ లేదు
- తెలంగాణ నెక్స్ట్ సీఎం బీసీనే.. కిషన్ రెడ్డి బీసీల పదవులు లాక్కున్నారు
- బీఆర్ఎస్ తో ఒప్పదంలో భాగమే బండిసంజయ్ తొలగింపు
- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది
- మీడియా చిట్ చాట్‌లో మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్

02






# ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్స్

**వారం రోజుల్లో జిల్లాలోని అన్ని కార్యాలయాల వివరాలు పంపాలి**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వ కార్యాలయాల పై యుద్ధ ప్రాతిపదికన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. లు శనివారం సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సోలార్ విద్యుత్ వినియోగం, ఉత్పత్తి పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర క్యాబినెట్ విధానపరమైన నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల పై పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి రాష్ట్ర సెక్రటరీ వరకు ప్రతి ప్రభుత్వ కార్యాలయం పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.

**వివరాలు వారం రోజుల్లో పంపాలి..**

ప్రతి జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వివరాలు, విద్యుత్ వినియోగం వివరాలు,వాటి పై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలను వారం రోజుల్లో పంపాలని ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగంతో కరెంట్ బిల్లుల భారం తగ్గుతుందని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, విద్యా సంస్థల వివరాలు, అందుబాటులో ఉన్న ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను వారం రోజుల్లో పంపాలని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్టం ప్రకారం గిరిజనులకు పంపిణీ చేసిన 6 లక్షల 17 వేల ఎకరాల్లో సోలార్ పంప్ సెట్ లో ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములలో సోలార్ పంపు సెట్ల ఏర్పాటు ప్రక్రియ మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. సోలార్ విద్యుత్ ప్యానల్స్ ఏర్పాటుపై కలెక్టర్లు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

# టైం డేట్ చెప్పు కేటీఆర్

## ట్యాప్ చేయలేదని ప్రమాణానికి సిద్ధమా?

### మావోల పేర్లతో మా ఫోన్లను ట్యాప్ చేశారు

సొంత సోదరి కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పింది వాస్తవం కాదా

కేంద్ర హోం మంత్రిత్వ శాఖనూ తప్పుదారి పట్టించారు:కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, మహా :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్, కేటీఆర్ బీఆర్ఎస్ నేతలందరి ఫోన్లు ట్యాప్ చేశారని ఆరోపించారు. సొంత పార్టీ నేతలపై కేసీఆర్‌కు నమ్మకం లేదన్నారు. తాను నోటీసులు ఇచ్చుకుంటూ పోతే.. తండ్రీ కొడుకులు ఇద్దరూ జీవితాంతం జైల్లోనే ఉంటారంటూ మండిపడ్డారు. మావోయిస్టు సానుభూతిపరులమంటూ తన పేరును, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరును పోలీసుల లిస్టులో చేర్చారని చెప్పారు. శనివారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన సంజయ్ బీఆర్ఎస్ నేతలకు సిగ్గుంటే పార్టీ నుంచి బయటకు రావాలన్నారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై అసెంబ్లీలో చర్చ ఎందుకు జరపడం లేదని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐ ఇస్తే కొల్లిక్కి వస్తుందన్నారు. ట్యాపింగ్ కేసులో అరెస్టైన మాజీ పోలీసు అధికారి రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో కేసీఆర్ పేరు ప్రస్తావించారని పేర్కొన్నారు. అయినప్పటికీ విచారణ కోసం కేసీఆర్‌ను ఎందుకు పిలవడం లేదని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌పై తడిబట్టలతో ప్రమాణానికి తాను సిద్ధమన్నారు. ట్యాపింగ్ చేయలేదని కుటుంబ సభ్యులతో కలిసి కేటీఆర్ ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. నేను కూడా కుటుంబ సభ్యులపై ప్రమాణం చేస్తా. ఏ గుడికి రమ్మంటారో టైమ్, డేట్ చెప్పండన్నారు.కేటీఆర్ లీగల్ నోటీసులకు నేను భయపడను అని అన్నారు. ఒక రాజకీయ నాయకుడివై ఉండి నేరుగా ఎదుర్కొనే దమ్ములేక చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులతో బెదిరించాలనుకోవడం అంతకంటే మూర్ఖత్వం లేదన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకూ చర్యలు లేవని సంజయ్ విమర్శించారు. విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కవిత కూడా అన్నారని గుర్తు చేశారు. ఆమెకు కూడా లీగల్ నోటీసులు ఇస్తారా..? అని కేటీఆర్ ను ఉద్దేశించి ప్రశ్నించారు. తండ్రి, తాతా పేరు చెప్పుకొని నేను రాజకీయాల్లోకి రాలేదన్నారు.

రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయని, మీ 10 ఏళ్ల అవినీతికి మేం రక్ష...మా దోపిడీకి మీరు రక్ష అంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు అవినీతి, దోపిడీలకు రక్షగా నిలుస్తూ ప్రజలను వంచిస్తున్నాయన్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని తేలినా కేసీఆర్ కుటుంబంపై కాంగ్రెస్ చర్యలు తీసుకోకపోవడానికి ఆ రెండు పార్టీల మధ్యనున్న 'రక్షా' బంధమే కారణమని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను కేబినెట్ లో చర్చించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్ల కమిషన్ నివేదికను కేబినెట్ లో ఎందుకు చర్చించలేదని ప్రశ్నించారు. పెద్ద ఎత్తున వాటాలు ముట్టినందునే ఆ కమిషన్ నివేదిక గురించి కనీసం పెదవి కూడా విప్పడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుంటే నిలదీయకుండా బీఆర్ఎస్ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. ఈ పార్టీల సంగతి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ కూడా నివేదిక ఇచ్చింది. దీనిపై కేబినెట్ లో చర్చ జరిగింది. అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? మళ్లీ అసెంబ్లీ పేరుతో కాలయాపన ఎందుకు? అట్లాగే విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలపై కమిషన్ నివేదిక ఇచ్చింది. మరి దీనిపై కేబినెట్ లో ఎందుకు చర్చించలేదు? దీనిపై ఎందుకు స్పందించడం లేదు? విద్యుత్ కొనుగోళ్ల అక్రమాల సొమ్ములో వాటా ముట్టింది కాబట్టి దీనిపై నోరు విప్పడం లేదా? ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

**బీజేపీకి స్పష్టత ఉంది**

ఫోన్ ట్యాపింగ్ పై సీబీఐ విచారణ జరిపించాలనే విషయంలో బీజేపీకి స్పష్టత ఉందని, ఎందుకంటే సిట్ పరిమితి చాలా తక్కువ అని బండిసంజయ్ అన్నారు. . ఎందుకంటే మావోయిస్టుల పేరు చెప్పి రాజకీయ ప్రముఖుల, సినీ తారల, వ్యాపారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసి బ్లాక్ మెయిల్ చేసి వసూళ్లకు పాల్పడ్డారు. ఆ డబ్బుల లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి వాస్తవాలు వెలుగులోకి రావాలంటే.. ఈడీ మాత్రమే విచారణ చేస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. అలాగే టెలికం రెగ్యులేటరీ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించి కేసీఆర్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నడిపించిందని, ఇది పూర్తిగా కేంద్ర పరిధిలోని అంశమన్నారు. ఎస్ఐబీ చీఫ్ గా ప్రభాకర్ రావును నియమించడం కేంద్ర హోంశాఖ నిబంధనలకు విరుద్ధమని, ఎందుకంటే ఎస్ఐబీ చీఫ్ గా నియమితులైన వ్యక్తి ఐజీ స్థాయి అధికారి అయి ఉండాలి. కానీ ప్రభాకర్ రావు అప్పటికే రిటైర్డ్ అయ్యారు. అయినప్పటికీ ప్రభాకర్ రావు ఐజీగా కొనసాగుతున్నారని కేంద్ర హోంశాఖకు కేసీఆర్ తప్పుడు సమాచారమిచ్చి ఎస్ఐబీ చీఫ్ గా నియమించారని పేర్కొన్నారు. అదే విధంగా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు సిట్ పోలీసులు ఆధారాలతో సహా వెల్లడించారన్నారు. కేంద్ర హోంశాఖ నిబంధనల ప్రకారం ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి సేకరించిన సమాచారం, డేటాను ప్రతి ఏటా జనవరిలో, జూన్ లో మాత్రమే ధ్వంసం చేయాలి కానీ కేసీఆర్ ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. ఏళ్ల తరబడి వేలాది మంది ఫోన్లను ట్యాప్ చేసి ఆ డేటాను భద్రపర్చుకుని తమ స్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకుందన్నారు. ఎప్పుడైతే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోతుందని సర్వేలు తెలిపాయో... ఓడిపోయినట్లు ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయో... అప్పుడు మాత్రమే అంటే నవంబర్, డిసెంబర్ నెలల్లో మాత్రమే తమ వద్దనున్న డేటాను పూర్తిగా ధ్వంసం చేసిందన్నారు.

# పాలిటిక్స్‌కు గుడ్ బై

కాలేజీలు నడుపుకుంటూ ప్రజాసేవ చేస్తా ఇదే లాస్ట్ టర్మ్

ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అన్ని పదవులు చూసిన మాజీ మంత్రి మల్లారెడ్డి సంచలనం



**మేడ్చల్, మహా:** రాజకీయాలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఇప్పటికైతే బీఆర్ఎస్‌లోనే ఉన్నానని.. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి శాశ్వతంగా వైదొలిగే ఆలోచనతో ఉన్నానని మనసులో మాట బయట పెట్టారు. రాఖీ పండుగ సందర్భంగా.. తన అక్కాచెల్లెళ్లతో రాఖీ కట్టించుకున్న అనంతరం శనివారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాఖీ పండగంటే తనకు ఎంతో ఇష్టమన్న మల్లారెడ్డి.. ఈ పండుగ నాడే తన ఇంజనీరింగ్ కళాశాలలు ప్రారంభించానని చెప్పారు. రాజకీయంగా బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ పార్టీల వైపా అన్నది కాదని.. తాను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని మల్లారెడ్డి చెప్పారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని.. ఇంకా ఏవైపునకు చూడాల్సిన అవసరం ఏముందని మీడియా ప్రతినిధులను ప్రశ్నించారు. "ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిని అయ్యా. ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటా" అని చెప్పుకొచ్చారు. అస్సలు తాను రాజకీయమే వద్దనుకుంటున్నానని తెలిపారు. కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామని అనుకుంటున్నానని అన్నారాయన.


# తెలంగాణకు ఎన్టీపీసీ గుడ్ న్యూస్

## రూ.80వేల కోట్ల భారీ పెట్టుబడులకు రెడీ

సీఎం రేవంత్ తో ఎన్టీపీసీ చైర్మన్ గురుదీప్ సింగ్ బృందం భేటీ

హిమాయత్ సాగర్ వద్ద ఓఆర్ ఆర్ పై గేట్ వే ఆఫ హైదరాబాద్

బాపూఘాట్ గాంధీ సరోవర్ వద్ద ప్రపంచంలోనే ఎత్తయిన ఐకానిక్ టవర్



**(మొదటిపేజీ తరువాయి)**

ముఖ్యంగా ఫ్లోటింగ్ సోలార్ (నీటి మీద తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ద్వారా తెలంగాణలో సుమారు 6,700 మెగావాట్ల ఉత్పత్తి సాధ్యమని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి శక్తి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా.. పర్యావరణ పరిరక్షణతోపాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని ఎన్టీపీసీ స్పష్టం చేసింది. భూమి వినియోగం లేకుండా విద్యుత్ ఉత్పత్తి వంటి అనేక లాభాలను ఈ తరహా ప్రాజెక్టు లు అందిస్తాయని ముఖ్యమంత్రికి ఎన్టీపీసీ ప్రతినిధులు వివరించారు.

**అన్ని విధాలుగా సహకరిస్తాం- సీఎం హామీ**

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడంలో థర్మల్, జల విద్యుత్ ఉత్పత్తిపై ఆధారపడుతున్న తెలంగాణకు, ఈ పునరుత్పాదక ఇంధన పెట్టుబడులు కీలక మలుపు అవుతాయని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్టీపీసీ ప్రతిపాదనకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి ఎన్టీపీసీ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు ఈ ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు అనువైన వనరులుగా మారనున్నాయని నిపుణులు భావిస్తున్నారు.

## గేట్ వే ఆఫ్ హైదరాబాద్.. ఐకానిక్ టవర్స్: సీఎం రేవంత్

**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియాలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట ను బహుళ ప్రయోజనాలుండేలా అత్యంత అధునాతనంగా నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులకు స్వాగతం పలికేలా హైదరాబాద్ ముఖద్వారంగా హిమాయత్ సాగర్ గాంధీ సరోవర్ దగ్గర ఓఆర్ఆర్ పై గేట్ వే అఫ్ హైదరాబాద్ నిర్మించాలని సూచించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఎకో థీమ్ పార్క్ అభివృద్ధి చేసి మరోవైపున బాపూ ఘాట్ వైపు భారీ ఐకానిక్ టవర్ నిర్మించాలని.. అందుకు తగిన విధంగా డిజైన్లు రూపొందించాలని సీఎం అదేశించారు. ఓఆర్ఆర్ కు ఒక వైపున ఉండే ఎకో థీమ్ పార్క్.. మరో వైపున నిర్మించే ఐకానిక్ టవర్ కు చేరుకునేందుకు ప్రయాణాలకు వీలుగా ఎలివేటెడ్ గేట్ వే నిర్మించి దాన్ని గేట్ వే అఫ్ హైదరాబాద్ గా డిజైన్ చేయాలని సీఎం అదేశించారు. బాపూ ఘాట్ చుట్టూ ఉన్న ఏరియాను వరల్డ్ క్లాస్ జోన్ గా అందరిని ఆకట్టుకునేలా డిజైన్ చేయాలని సూచించారు. హిమాయత్ సాగర్ దగ్గర అప్రోచ్ రోడ్ నుంచి అత్తాపూర్ వైపు వెళ్లేందుకు కొత్తగా ఫ్లైఓవర్ నిర్మించాలని, గాంధీ సరోవర్ చుట్టూ ఈ ఫ్లైఓవర్ కనెక్టివ్ కారిడార్ లా ఉండాలని సీఎం అధికారులకు సూచించారు. ఎయిర్ పోర్ట్ నుంచి నేరుగా గాంధీ సరోవర్ కు చేరుకునేలా ఈ కనెక్టివిటీ ఉండాలన్నారు. గాంధీ సరోవర్ వద్ద నిర్మించే ఐకానిక్ టవర్ ప్రపంచంలోనే ఎత్తైన టవర్ గా నిర్మించాలని సీఎం సూచించారు.

# జనహిత పీసీసీ చీఫ్ పాదయాత్రే

## 23 నుండి సెకండ్ ఫేజ్

- సీఎం రేవంత్ కు, నాకు గ్యాప్ లేదు
- తెలంగాణ నెక్స్ట్ సీఎం బీసీనే
- కిషన్ రెడ్డి బీసీల పదవులు లాక్కున్నారు
- బిఆర్ఎస్ తో ఒప్పదంలో భాగమే బండిసంజయ్ తొలగింపు
- కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది
- మీడియా చిట్ చాట్‌లో మహేశ్ కుమార్ గౌడ్ హాట్ కామెంట్స్



**హైదరాబాద్, మహా:** కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఇద్దరు బీసీ నాయకుల నుంచి పదవులు లాక్కున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణ చేశారు. బీజేపీ బీఆర్ఎస్ ఒప్పందంలో భాగంగానే బీసీ నాయకుడైన బండి సంజయ్ నుంచి రాష్ట్ర అధ్యక్ష పదవిని, సికింద్రాబాద్ లోక్‌సభ స్థానాన్ని బండారు దత్తాత్రేయ నుంచి కిషన్ రెడ్డి లాక్కున్నారని శనివారం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ గా మాట్లాడుతూ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భయంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడలేకపోతున్నారని ఆయన తెలిపారు. రెడ్లు, కమ్మ, బ్రాహ్మణ మంత్రులు, ఎమ్మెల్యేలు మా ధర్నాకి వచ్చారని, బండి సంజయ్, ఎంపిలు ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ మౌనం బీసీలకు నష్టమని ఆయన అన్నారు.

**పీసీసీ చీఫ్ పాదయాత్రే**

జనహిత పాదయాత్ర మీనాక్షి పాదయాత్ర కాదని, పీసీసీ చీఫ్ పాదయాత్ర అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జి ఎందుకు పాదయాత్ర చేస్తారన్నారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తెలంగాణలో ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు విభేదాలు ఉన్నాయని కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని అన్నారు. అవన్నీ తప్పుడు వార్తలు అని ఈ సందర్భంగా క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల ముందు రేవంత్ వర్సెస్ కాంగ్రెస్ నాయకులుగా ఉండేదని, ఎన్నికలు వచ్చాక అందరం ఒకటి అయ్యామన్నారు. ఈ నెల 23 తర్వాత జనహిత పాదయాత్ర మళ్లీ మొదలవుతుందన్నారు. పాదయాత్రలో సీఎం కూడా పాల్గొంటానని చెప్పారన్నారు. రాహుల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకనే పాదయాత్ర మొదలు పెట్టామని, బస్సు యాత్ర చేద్దాం అనుకున్నానని, చివరికి పాదయాత్ర అయిందన్నారు.

**నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక**

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతునిచ్చిన బీజేపీ ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతున్నదని ఆయన విమర్శించారు. బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకుండా రాష్ట్ర బీజేపీ అడ్డుపడుతున్నదని ఆయన దుయ్యబట్టారు. బీసీ బిల్లు విషయంలో తమ నిజాయితీని ఎవరూ శంకించాల్సిన అవసరం లేదన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికకు అభ్యర్థి ఎంపికపై సర్వే చేయిస్తున్నామని ఆయన తెలిపారు. నోటిఫికేషన్ వచ్చాకే అభ్యర్థి ఎంపిక ఉంటుందని ఆయన చెప్పారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే పోటీ పెట్టకుండా ఉండే సంప్రదాయాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు బ్రేక్ చేశారని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ మెజారిటీ స్థానాలను సునాయసంగా కైవసం చేసుకుంటుందని ఆయన ధీమాగా అన్నారు.

**ఎన్నికల సంఘాన్ని బీజేపీ జేబులో పెట్టుకొని..**

'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ పరిశీలన చేస్తోంది. కొండా మురళి వ్యవహారం త్వరలో ముగిసిపోతుంది. అనిరుద్‌రెడ్డికి షోకాజ్ నోటీసు ఇచ్చారు.. వివరణ కూడా తీసుకున్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. బీసీల కోరిక న్యాయబద్ధమైనది. ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయి. బీజేపీ మిత్రపక్షాలపై 3.5 శాతం మాత్రమే ఈడీ కేసులున్నాయి. మిగిలిన 96.5 శాతం విపక్షాలపైనే ఉన్నాయి. కేంద్ర ఎన్నికల సంఘాన్ని బీజేపీ జేబులో పెట్టుకొని తిరుగుతోంది. అవినీతి అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం ముందుకు పోతుంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సమగ్రంగా చర్చించి ముందుకు వెళ్తాం. బండి సంజయ్ ఆరోపణలు అర్థరహితంగా ఉన్నాయి' అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.




## మహేశ్ సినిమాపై రాజమౌళి కీలక ప్రకటన

**ఈ ఏడాది నవంబర్‌లో భారీ అప్‌డేట్**

**మహా:** మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం రాజమౌళి ఒక కీలక ప్రకటన చేసి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపారు. సినిమా స్థాయిని తెలియజేసే ఒక ప్రత్యేకమైన అప్‌డేట్‌ను ఈ ఏడాది నవంబర్‌లో విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విషయంపై తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా రాజమౌళి ఒక సందేశాన్ని పంచుకున్నారు. "ఈ సినిమా కథ, దాని పరిధి చాలా విస్తృతమైనవి. కేవలం ఫొటోలు లేదా ప్రెస్ కాన్ఫరెన్స్‌లతో దానికి న్యాయం చేయలేం. అందుకే మేము ఈ సినిమా సారాంశాన్ని, లోతును, మేం సృష్టిస్తున్న ప్రపంచాన్ని మీకు చూపించేందుకు ప్రత్యేకంగా ఒక ప్రదర్శనను సిద్ధం చేస్తున్నాం. ఇది ముందెన్నడూ చూడని విధంగా ఉంటుంది. మీ ఓపికకు ధన్యవాదాలు" అని జక్కన్న రాసుకొచ్చారు. మహేశ్ బాబుతో పాటు బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# 500 అమ్మాయిలను రేప్ చేసి పూడ్చి పెట్టారు

- అదేమన్న శ్మశాన వాటికనా, లేదా పవిత్ర దేవస్థలమా
- బీజేపీ ఉంటే సిట్ కూడా వేసేది కాదు
- ధర్మస్థల ఘటనపై నారాయణ హాట్ కామెంట్స్



**తిరుమల, మహా:** ధర్మస్థల అంశంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ధర్మస్థల ట్రస్ట్ ఒక కుటుంబం చేతిలో ఉందని, ట్రస్ట్ సభ్యులు 1980 నుంచి ఇప్పటి వరకు 500 మంది అమ్మాయిలను రేప్ చేసి చంపేసి ఆలయ ప్రాంగణంలోనే పూడ్చిపెట్టారని ఆరోపించారు. ఘటనపై ప్రజలందరూ ఆందోళన చేస్తే కర్ణాటకలో ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి విచారణకు సిట్ వేసింది. అదే అక్కడ బీజేపీ సర్కార్ ఉంటే సిట్ వేసింది కాదన్నారు. గుడి కాంపౌండ్ వెలుపల తవ్వకాలు చేపడితే ఎముకలు, పుర్రెలు బయటపడుతున్నాయని అన్నారు. అదేమన్న శ్మశాన వాటికనా, లేదా పవిత్ర దేవస్థలమా అని ప్రశ్నించారు. ధర్మస్థల ట్రస్ట్ ఛైర్మన్‌కి బీజేపీ బాసటగా ఉందని, ఆయను బీజేపీ వాళ్లు రాజ్యసభకు ఎంపీగా నామినేట్ చేయించారని తెలిపారు. 1980లో ట్రస్ట్‌కు ఒక సీపీఎం నాయకుడు పోటీ చేశాడు. ట్రస్ట్ బోర్డుకు సంబంధం లేకుండా లోకల్ బోర్డుకు పోటీ చేయడానికి వీల్లేదన్నారు. దానికి ఆయన ఒప్పుకోలేదు. ఇది జరిగిన ఐదో రోజు ఆయన మైనర్ కుమార్తెను రేప్ చేసి చంపేశారని తెలిపారు. అప్పటి నుంచి ఆ ట్రస్ట్‌లో ఉన్నవాళ్లు ఇవే పనులు చేసుకుంటూ వస్తున్నారని విమర్శించారు. తమ పార్టీ డిమాండ్ ఏమిటంటే వెంటనే ఆ ట్రస్ట్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోని, ట్రస్ట్ బోర్డు సభ్యులందరిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

**ధర్మస్థలపై సిట్ దర్యాప్తు**

కర్నాటకలోని పవిత్ర పుణ్యక్షేత్రం ధర్మస్థల. రెండు దశాబ్దాల్లో అక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని, వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పారిశుద్ధ్య ఉద్యోగి ఇటీవల పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. తన 20 ఏళ్ల సర్వీసులో, వందలాది శవాలను తాను ఖననం చేశానని, కొన్నిటిని డీజిల్ ఉపయోగించి కాల్చానని మంజునాథ ఆలయంలో 1995 నుంచి 2014 వరకు పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన ఒక వ్యక్తి, జులై 3న దక్షిణ కన్నడ జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ శవాల్లో ఎక్కువగా మహిళలు, మైనర్ బాలికలే ఉన్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సామూహిక ఖనన కేసును సిట్ దర్యాప్తు చేస్తోంది.

# జూబ్లీహిల్స్ టికెట్ ఇప్పించండి!

ప్రియాంక గాంధీని కలిసిన అజారుద్దీన్

ఉప ఎన్నికలో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరినట్లు టాక్



**ఢిల్లీ, మహా:** కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో మాజీ ఎంపీ మహ్మద్ అజారుద్దీన్ భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. శుక్రవారం పార్లమెంట్‌లో ఆమెను కలిసిన అజారుద్దీన్.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తనకు టికెట్ ఇవ్వాల్సిందిగా కోరినట్లుగా సమాచారం. జూబ్లీహిల్స్ టికెట్ ఎలాగైనా దక్కించుకోవాలని అజారుద్దీన్ పట్టుదలతో ఉన్నట్లుగా సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ తానే అక్కడి నుంచి పోటీ చేశానని, అప్పుడున్న పరిస్థితుల్లో తాను ఓడిపోవాల్సి వచ్చిందని, ఈసారి ఉప ఎన్నికల్లో తాను తప్పకుండా గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లుగా సమాచారం. తనకు పోటీ చేసే అవకాశం కల్పించాల్సిందిగా ఆయన కోరినట్లు తెలిసింది. అజారుద్దీన్ వినతిపై ప్రియాంక గాంధీ పార్టీ నాయకులతో చర్చిస్తానని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది.

# ఈ వచ్చే 7 రోజులు వర్షాలే వర్షాలు

## తెలంగాణకు ఐఎండీ బిగ్ అలర్ట్.. పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ



**హైదరాబాద్, మహా:** ద్రోణి, అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. వచ్చే వారం రోజుల పాటు ఇదే పరిస్థితులు ఉంటాయని అంచనా వేసింది. తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో,ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఏపీలో కూడా ఆగస్ట్ 14 వరకు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్ర నుండి ఉత్తర శ్రీలంక వరకు తమిళనాడు తీరం మీదుగా ద్రోణి కొనసాగుతోంది. అంతేకాకుండా బుధవారం(ఆగస్టు 13) నాటికి వాయువ్య,దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ ప్రభావంతో...తెలుగు రాష్ట్రాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు పడుతాయని పేర్కొంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం బులెటిన్ ప్రకారం...ఇవాళ రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పడొచ్చు. నాగర్ కర్నూల్, గద్వాల, వనపర్తి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయి. 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. నేడు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయి. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ అయ్యాయి.

మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయి. 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఆగస్ట్ 11వ తేదీన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్,జగిత్యాల, హైదరాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లోని పలుచోట్ల భారీ వర్షాలు పడొచ్చు. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడుతాయి. 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఆగస్ట్ 15వ తేదీ వరకు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అయితే 15వ తేదీన పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కూడా అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి.

# ప్రశ్నిస్తే ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారు

## నీళ్లు, నిధుల కోసం అడవులను కార్పొరేట్ కంపెనీలు ఆక్రమిస్తున్నాయి

### మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** విద్య ద్వారానే విముక్తి సాధ్యమవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం, ఆదివాసీ స్టూడెంట్స్ ఫోరం, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా సీతక్క హాజరై మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల హక్కులు, అస్తిత్వం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న మంచి చెడులను చర్చించుకునేందుకు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం ఒక మంచి వేదిక మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా జాతి గొప్పతనం, మూలాలు, సంస్కృతి జీవన విధానాలను ఎప్పుడు మర్చిపోకుండా కాపాడుకోవాలి ఆమె సూచించారు. మన మూలాలు ఉంటే మనకు అస్తిత్వమని తెలిపారు. అందుకే మన మూలాలను కాపాడుకోవాలన్నారు.



**రాజ్యాంగం ప్రమాదంలో పడింది..**

దేశంలో భారత రాజ్యాంగం ప్రమాదంలో పడిందని సీతక్క చెప్పారు. రాజ్యాంగం లేకపోతే మనకు రాజ్యాంగ ఫలాలు అందవని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా కార్పొరేట్ కంపెనీలు అటవీ ప్రాంతాల్లో నీళ్లు, నిధులు అడవులను ఆక్రమిస్తున్నాయని మండిపడ్డారు. ఆ విషయాన్ని ప్రశ్నిస్తే ఆదివాసీ బిడ్డలను చంపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో మనకు కల్పించిన హక్కులు తెలియని వాళ్ళు చాలామంది ఉన్నారు. వారికి హక్కులను తెలియజేయాల్సిన బాధ్యత ఆదివాసీ విద్యార్థి, ఉద్యోగ సంఘాలదే అని ఆమె సూచించారు. తాను ఈ స్థాయిలోకి రావడానికి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నానని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. ఎన్ని సమస్యలున్నా తాను విద్యను ఆపలేదని గుర్తు చేశారు. అందుకే విద్యారంగంలో ఆదివాసీలు రాణించాలని హితవు పలికారు. ఎదిగి వచ్చిన ఆదివాసీ బిడ్డలు తోటి సమాజం కోసం కొంత సమయాన్ని వెచ్చించాలన్నారు. మీతో కలిసి నడవడానికి సిద్ధంగానే ఉంటామని పేర్కొన్నారు. ఆదివాసీ చరిత్రను తవ్వండి, పురాతన ఆనవాలను గుర్తించండి, మన చరిత్ర రికార్డ్ చేయండని ఉద్ఘాటించారు. అప్పుడే మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు బలంగా తెలియజేయగలమని చెప్పుకొచ్చింది. ప్రకృతి మీద ఆధారపడి ఎదిగే జాతి మనది. ఈ ప్రత్యేకతను మనం కాపాడుకోవాలని అని తెలిపారు. మన జాతులు అంతరించిపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.



# సినీ కార్మికుల వేతనాలపై ఎలాంటి హామీ ఇవ్వలే

- కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- ప్రకటనలో మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్, మహా:** సినీ కార్మికుల వేతనాల వివాదం విషయంలో మెగాస్టార్ చిరంజీవి వార్తల్లో కెక్కారు. ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యులమని చెప్పుకునే కొంతమంది వ్యక్తులు, నేను వారిని కలిశానని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కార్మికుల 30 శాతం వేతన పెంపు వంటి వారి డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చినట్లు కొందరూ వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. సినీ కార్మికులకు 30 శాతం వేతనాలు పెంచి, నేను త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు మీడియాకు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని చిరంజీవి పేర్కొన్నారు.

**వాదనలన్నింటినీ ఖండిస్తున్నా..**

తాను కార్మికుల సంఘాల నుంచి ఎవరినీ కలవలేదని ఆయన స్పష్టం చేశారు. ఇది ఒక పరిశ్రమ సమస్య అని, నాతో సహా ఏ వ్యక్తి ఒక విధంగా లేదా మరొక విధంగా పరిష్కరించడానికి ఏకపక్ష హామీలు ఇవ్వలేరని వివరించారు. ఫిల్మ్ ఛాంబర్ అనేది తెలుగు చలనచిత్ర పరిశ్రమకు అత్యున్నత సంస్థ ఫిల్మ్ ఛాంబర్ మాత్రమే అని తెలిపారు. ఆ సంస్థ మాత్రమే.. సమిష్టిగా సంబంధిత వారందరితో చర్చలు జరిపి న్యాయమైన పరిష్కారాన్ని కనుగొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని వాటాదారులలో గందరగోళం సృష్టించడానికి ఇటువంటి నిరాధారమైన, ప్రేరేపిత వాదనలన్నింటినీ ఖండిస్తున్నట్లు చిరంజీవి చెప్పుకొచ్చారు.

# 334 రాజకీయ పార్టీలకు ఈసీ ఝలక్

- రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగింపు
- వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో చర్యలు
- ప్రస్తుతం 6 జాతీయ, 67 ప్రాంతీయ పార్టీలు యాక్టివ్‌లో




**ఢిల్లీ, మహా:** ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం మరో ముందడుగు వేసింది. దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్ధీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝలక్ ఇచ్చింది. ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం తీసుకుంది. వరుసగా ఆరేళ్లపాటు ఎన్నికలలో పోటీ చేయని పార్టీలను ఈసీ తొలగించింది. రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం చేసింది. ఏపీకి చెందిన ఐదు పార్టీలు, తెలంగాణలో 13 పార్టీలపై ఎన్నికల సంఘం వేటు వేసింది. అయితే.. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద నమోదైన రాజకీయ పార్టీలు ఆరేళ్లలో కనీసం ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ చేయాల్సి ఉంటుంది. కానీ ఈ పార్టీలు 2019 నుంచి ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయకపోవడంతో ఈసీ షాక్ ఇచ్చింది.

**ప్రస్తుతం 6 జాతీయ, 67 ప్రాంతీయ పార్టీలు యాక్టివ్‌లో..**

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 334 పార్టీలను జాబితా నుంచి తొలగించినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పేరుకు మాత్రమే పార్టీలు పెట్టినప్పటికీ.. వీటికి ఎలాంటి కార్యాలయాలు లేవంటూ ఈసీ పేర్కొంది. ఇప్పటివరకు దేశంలో 2,854 గుర్తింపు పొందని పార్టీలు ఈసీ వద్ద రిజిస్టర్ అవ్వగా.. తాజా నిర్ణయంతో ఆ సంఖ్య 2,520కి తగ్గిపోయింది. ఎన్నికల సంఘం వద్ద ఉన్న డేటా ప్రకారం.. ప్రస్తుతం దేశంలో ఆరు జాతీయ పార్టీలుగా కొనసాగుతుండగా.. 67 ప్రాంతీయ రాజకీయ పార్టీలు మనుగడలో ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా పారదర్శకత పెంచడం.. అవినీతి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం.. దీనిలో భాగంగా నిబంధనలు పాటించని పార్టీలను తొలగించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

# బీర్ల ఐలయ్యకు రాఖీలు కట్టిన సోదరీమణులు



**యాదాద్రి భువనగిరి, మహా:** హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అధికారిక నివాసంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలేరు నియోజకవర్గం, మరియు ఇతర ప్రాంత అడబిడ్డలు, మహిళలు,అక్క చెల్లెల్లు బీర్ల అయిలయ్యకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాఖీ పండుగ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అడబిడ్డలకు, అక్క చెల్లెళ్లకు చీరలను బహుమతులుగా అందజేసి అన్న చెల్లెళ్ల అనుబంధాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అక్క చెల్లెళ్లకు ఆడబిడ్డలకు రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అక్క చెల్లెళ్లు ఆడబిడ్డలతో వచ్చిన ప్రజాప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. మీ సోదరుడుగా, మీ అన్నగా ,మీ తమ్ముడిగా, వెన్నంటి ఉండి ఆలేరు అభివృద్ధిలో, మీ సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని అన్నారు, మా అక్క చెల్లెల ఆశీర్వాదం నాపై ఎప్పటికీ ఉండాలని కోరుతూ మరోసారి రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు

## ఎలక్షన్ కమిషన్ బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారింది

- రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోంది
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, జూపల్లి




**హైదరాబాద్, మహా:** ఎలక్షన్ కమిషన్ బీజేపీ ఫ్రంటల్ ఆర్గనేషన్‌గా మారిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. రాజ్యాంగం మార్చాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం గాంధీభవన్‌లో క్విట్ ఇండియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఎగరవేశారు. అలాగే.. ఎలక్షన్ కమిషన్‌పై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర, దేశ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమం ఏ విధంగా జరిగిందో నేటి యువత తెలుసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. 1942లో బ్రిటీష్ పాలకులను తరిమికొట్టాలని అనేక ఉద్యమాలు జరిగినప్పటికీ క్విట్ ఇండియా ఉద్యమం కీలకమైనదని ఉద్ఘాటించారు. డూ ఆర్ డై నినాదంతో మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం చేశారని కొనియాడారు.

**కులాలు, మతాల పేరిట బీజేపీ..**

నేడు అధికారంలో ఉన్న బీజేపీ.. కాంగ్రెస్ చరిత్రను తుడిచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్.. నెహ్రూ, సర్దార్, సుభాష్ చంద్రబోస్ లాంటి నేతలను చరిత్రలో లేకుండా చేద్దామని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్వతంత్ర సంస్థలను వాడుకొని ప్రతిపక్షాలపై మోదీ ప్రభుత్వం కుట్ర పూరిత దాడి చేస్తోందని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. ప్రశ్నిస్తే దేశ ద్రోహుల ముద్ర వేస్తున్నారని దుయ్యబట్టారు. క్విట్ బీజేపీ అంటేనే దేశానికి భవిష్యత్తు అని ఉద్ఘాటించారు. కులాలు, మతాల పేరిట బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు భవిష్యత్తు లేకుండా చేస్తోందని విమర్శించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్కరంటే ఒక్కరూ కూడా బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు లేరని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్య కోసం ఉద్యమం చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఈ దేశ రక్షణ కోసం పని చేస్తోందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సిటీలో భారీ వర్షం

**హైదరాబాద్, మహా:** నగర వాసులను వరుణుడు బెంబేలెత్తిస్తున్నాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. సికింద్రాబాద్, తార్నాక, అమీర్‌పేట, ఎర్రగడ్డ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి మాదాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. పెద్దఅంబర్‌పేట నుంచి హైదరాబాద్ సిటీలోకి వెళ్లే రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయ్యింది. భాగ్యలత ప్రాంతంలో నీరు నిల్వ ఉండిపోవడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. సైదాబాద్ రెడ్డి కాలనీలో రోడ్లపైకి వర్షపు నీరు వచ్చింది. దీంతో బయటకు వెళ్లేందుకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రాత్రి 10 గంటల వరకు వెల్లడైన వివరాల ప్రకారం.. బేగంబజార్‌లో అత్యధికంగా 117.5 మి.మీ వర్షపాతం నమోదైంది. సర్దార్ మహల్‌లో 106.3మి.మీ, ఖైరతాబాద్‌లో 94.3 మి.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో అత్యధికంగా 135.5మి.మీ మేర వర్షం కురిసింది.

# ఆర్టీసీ డ్రైవర్‌కు బస్సులోనే రాఖీ కట్టిన చెల్లి



**వరంగల్, మహా:** అన్నాచెల్లెలి అనుబంధానికి నిదర్శనమైన రక్షాబంధన్ వేడుకలను ఆర్టీసీ బస్సులోనే జరుపుకున్నారీ అన్నా చెల్లెల్లు. మనస్సులో ప్రేమ ఆప్యాయతలు ఉండాలే కాని ఆది ఇల్లయినా, అన్నకు అన్నం పెడుతున్న ఆర్టీసీ బస్సయ్యినా తేడా లేదని చాటిచెబుతూ తమ అనుబంధాన్ని చాటుకున్నారు. శనివారం రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తన ముగ్గురు అన్నలకు రాఖీ కట్టడానికి హైదరాబాద్ నుండి వరంగల్‌కు చేరుకున్న చెల్లెలు గట్టు కృష్ణవేణికి ఆర్టీసీ లోకల్ డిపోలో డ్రైవరైన తన అన్న విధుల్లోనే ఉన్నాడన్న విషయం తెలిసి ఇంటికి వెళ్ళకుండా తన అన్న వచ్చే వరంగల్ బస్టాండ్‌కు వచ్చే వరకు అక్కడే వేచివుంది. తాను వచ్చిన వెంటనే బస్సులోకి వెళ్ళి రాఖీ కట్టింది. తన లాంటి ఎంతో మంది అక్కచెల్లెళ్లను వారి గమ్యస్థానాలకు చేర్చడం కోసం విధులు నిర్వహిస్తున్నందుకు గర్వపడుతూ తానే బస్టాండ్‌లో వేచివున్నట్లు తెలిపింది. అనంతరం తన మిగిలిన ఇద్దరు అన్నలు గడ్డం మహేందర్, గడ్డం యుగేందర్లకు రాఖీ కట్టడానికి ఉర్సు గాంధీనగర్‌కు ప్రయాణమయ్యింది. తమలాంటి వారిని గమ్యస్థానాలకు చేర్చడం కోసం బస్సులోనే రాఖీ కట్టించుకున్న అన్నకు, బస్సులోనే రాఖీ కట్టి ప్రేమను చాటుకున్న చెల్లెలి ఆప్యాయతలకు పలువురు మహిళలు మురిసిపోతూ అభినందించారు.



# ఆర్టీసీ సిబ్బంది పనితీరు భేష్

- ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు
- మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

**హైదరాబాద్, మహా:** రాఖీ పండుగ సందర్భంగా ఆర్టీసీ సిబ్బంది అద్భుతంగా పని చేశారని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. గతేడాది రాఖీ పండగ సందర్భంగా ఒక్క రోజే 63 లక్షల మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేసినట్లు గుర్తు చేసుకున్నారు. గత రాఖీకి మూడు రోజుల్లో రికార్డు స్థాయిలో 1.77 కోట్ల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగించారన్నారు. ఈసారి కూడా అదే రీతిలో సిబ్బంది పని చేశారని మంత్రి పేర్కొన్నారు. సోదరభావానికి ప్రతీకైన రాఖీ పండగను త్యాగం చేసి.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ప్రశంసించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహాలక్ష్మి పథకాన్ని మహిళలు వినియోగించుకుంటూ.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ స్వగ్రామంలోని సోదరుల దగ్గరికి వెళ్లి రాఖీలు కట్టారంటూ.. వారందరికీ అభినందనలు తెలిపారు.





# ఆత్మీయత.. అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## గవర్నర్ జిష్ణుదేవ వర్మ.. రాజ్ భవన్ లో ఘనంగా రక్షా బంధన్ ఉత్సవం

**హైదరాబాద్, మహా :** ఆత్మీయతకు, అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రక్త సంబంధాన్ని, మనుషుల మధ్య మమతను గుర్తు చేసే పవిత్రమైన పండుగ రాఖీ పౌర్ణమి అని అభిప్రాయపడ్డారు. సోదర భావాన్ని పెంపొందించి, కుటుంబ వాతావరణాన్ని కాపాడే పండుగ అని అభివర్ణించారు. రక్షాబంధన్ సందర్భంగా రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి, దుర్గావాహిని నాయకులు రాఖీ కట్టారు. మంగళ హారతులు ఇచ్చి దీవెనలు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ విశ్వహిందూ పరిషత్ మహిళా నాయకులకు శుభాశీస్సులు అందజేశారు. ధర్మకార్యంలో విజయం సాధించాలని దీవించారు. కుల మతాలకు అతీతంగా సమస్త మానవాళికి సోదర తత్వాన్ని అందించే పండగ రాఖీ పౌర్ణమి అని గవర్నర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, విశ్వహిందూ పరిషత్ మహిళా విభాగం మాతృశక్తి రాష్ట్ర కన్వీనర్ పద్మశ్రీ, కో కన్వీనర్లు శ్రీవాణి, లక్ష్మీ సరోజ, వాణి దేవి, దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి, రాష్ట్ర బాల సంస్కార ప్రముఖ్ శిరీష, మహంకాళి కన్వీనర్ భవానీ తదితరులు పాల్గొన్నారు.









# రాఖీ రోజు సీఎం రేవంత్ ఎమోషనల్

## సీఎంకు రాఖీ కట్టిన మహిళా మంత్రులు

**హైదరాబాద్:**

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క రాఖీ కట్టారు. ఈ మేరకు ఆమె జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి రేవంత్ దంపతులతో పాటు ఆయన మనవడికి తిలకం దిద్ది రాఖీ కట్టారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా సీతక్కతో తనకు ఉన్న అనుబంధంపై ఎమోషన్ ట్వీట్ చేశారు. అక్షరాలతో రచించలేనిది.. మాటలతో నిర్వచించలేనిది సీతక్కతో తన అనుబంధమని కామెంట్ చేశారు. ప్రతి రాఖీ పౌర్ణమి నాడు.. ఆ బంధం మరింతగా వికసిస్తూనే ఉంటుందని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

**సీఎంకు రాఖీ కట్టిన మహిళా మంత్రులు**

రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళా మంత్రులు రాఖీలు కట్టారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పార్టీ నేతలు తదితరులు సీఎంకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులకు మంత్రి సీతక్క రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు.

**మాజీ సీఎం కేసీఆర్‌కు రాఖీలు కట్టిన సోదరీమణులు**

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు తన సోదరీమణులు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ సందర్భంగా కేసీఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, చెల్లెలు వినోదమ్మ ఎర్రవల్లిలోని ఆయన నివాసానికి వెళ్లారు. కేసీఆర్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్‌ను తన అక్కాచెల్లెళ్లు ఆశీర్వదించారు.

**ప్రధాని నరేంద్రమోదీకి రాఖీలు కట్టిన చిన్నారులు**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ.. విద్యార్థులు, ఆధ్యాత్మిక సంస్థ బ్రహ్మకుమారి సభ్యులతో కలిసి నిర్వహించుకున్నారు. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో పలువురు చిన్నారులు ప్రధానికి రాఖీలు కట్టారు. అనంతరం ప్రధాని వారితో కాసేపు సరదాగా ముచ్చటించారు.

**టీపీసీసీ చీఫ్ కు రాఖీలు కట్టిన మంత్రులు**

గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని పెద్దసంఖ్యలో మహిళలు కలిసి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి కొండా సురేఖ, మాజీ జెడ్పి చైర్మన్ సరితా యాదవ్, ఇందిరా శోభన్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, అంధ మహిళలు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు రాఖీలు కట్టి అభిమానం చాటుకున్నారు. మహిళా జర్నలిస్ట్ లు కూడా పీసీసీ చీఫ్ కు రాఖీలు కట్టారు. మంత్రి కోమటిరెడ్డికి పెద్ద సంఖ్యలో మహిళలు రాఖీలు కట్టారు. మంత్రి సీతక్క రాఖీ కట్టగా, ఆమెకు నోట్లకట్ట బహుమతిగా ఇవ్వడం వైరల్ అయింది. పాలకుర్తి పార్టీ ఇన్ ఛార్జి ఝాన్సీరెడ్డి మంత్రి కోమటిరెడ్డికి రాఖీ కట్టారు.

# స్వదేశీ వద్దు... విదేశీ ముద్దు

## రక్షా బంధన్ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు

### రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపిన రాణిరుద్రమ, శిల్పారెడ్డి, మహిళామోర్చానేతలు

హైదరాబాద్, మహా : నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు రాణి రుద్రమ, మహిళ మోర్చా అధ్యక్షులు శిల్పా రెడ్డి మహిళ నేతలు. ఈ సందర్బంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా రక్షా బంధన్ జరుపుకుంటున్న హిందూ బంధువులందరికి శుభాకాంక్షలు తెలిపారు. హిందూ భావజాలాన్ని సనాతన ధర్మాన్ని, సంస్కృతిని సాంప్రదాయాల్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడి పై ఉందన్నారు. భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది కాబట్టి దేశం పురోగమిస్తున్న ఈ సందర్బంగా విదేశీ వస్తులవులకు స్వస్తి పలికి భారత్ మరింత స్థిరపడాలంటే స్వదేశీ వస్తువులనే వాడాలని పిలుపునిచ్చారు. రక్షా బంధన్ సందర్భంగా స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని ప్రతి కుటుంబానికి విజ్ఞప్తి చేశారు. స్వదేశి వస్తువులనే వాడాలని ప్రతి ఒక్కరు ఓ సంకల్పన్ని తీసుకోవాలన్నారు.

**బండిసంజయ్ కు రాఖీ కట్టిన రాణిరుద్రమ**

మహిళా నేతలు, బిజెపి చీఫ్ బండిసంజయ్ కు పార్టీ అధికార ప్రతినిధి, సిరిసిల్ల కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాణిరుద్రమ రాఖీ కట్టారు. మహిళానేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి బండిసంజయ్ కు రాఖీలు కట్టారు.






















## న్యూ శాయంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హన్మకొండ మహా;** గ్రామీణ వాతావరణ నేపథ్యం కలిగిన 31వ డివిజన్ ను గత పాలకులు నిర్లక్ష్యం చేశారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, నగర కమిషనర్ చౌహాత్ బాజ్ పాయ్ లతో కలిసి రూ.90.50 లక్షలతో రైల్వే ట్రాక్ నుంచి పోచమ్మ ఆలయం వరకు అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేసి నియోజకవర్గంలో గతంలో కంటే మెరుగైన అభివృద్ధిని ఫలితాలను పొందాలని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మళ్లీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా న్యూ శాయంపేట పోచమ్మ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉందని, ఉత్సవాల సమయంలో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పనులు నిర్ణీత సమయంలో ఉత్సవాల ముందుగానే అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు సత్తు రమేష్, కృష్ణ, రవీందర్, రమేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర భారతంలో గిరిజనులు అభివృద్ధికి దూరం

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- గిరిజనుల ఉద్యోగ ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగింది
- రాజ్యాంగంలో హక్కులు క్రమంగా దూరం
- హక్కుల సాధనకై పోరాటానికి సిద్ధం కావాలి



**రంగారెడ్డి జిల్లా మహా:**ఆదివాసి గిరిజన పరిస్థితి రోజు రోజుకి దిగజారుతుందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిందని జాన్ వెస్లీ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామంలో ప్రపంచ ఆదివాసి గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ... భారతదేశంలో ఆదివాసి గిరిజన పరిస్థితి రోజు రోజుకి దిగజారుతుందని 2022లో ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిందని అన్నారు. అనేక ఆదివాసి గిరిజన తెగల్లో ఆకలి చావులతో పాటు కోట్లాదిమంది పేదరికంలోకి నెట్టబడ్డారని తెలిసింది అని అన్నారు. రాజ్యాంగంలో ఆదివాసిలకు కల్పించిన హక్కులు చట్టాలు రిజర్వేషన్లు వంటివి క్రమంగా దూరం అవుతున్నాయని వాటిని రక్షించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. గిరిజన తెగల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కు అప్పగించడంతో ఆరకరగా అమలవుతున్న రిజర్వేషన్ సైతం గిరిజనులకు అందకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో అనేక సంవత్సరాలుగా అమలవుతున్న గిరిజన హక్కులు గత పదివేల కాలంలో కాలరాయపడ్డాయి అని అన్నారు. ఫలితంగా లక్షలాదిమంది గిరిజన యువత ఉద్యోగ అవకాశాలకు దూరమయ్యారని అన్నారు. దశాబ్దాలుగా అడుగులు అటవీ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులను ప్రాజెక్టు ఖనిజ తవ్వకాలు అభివృద్ధి పేరుతో వారి భూములను లాక్కొని బలవంతంగా గెంటేస్తున్నారు. దీనివల్ల ఉన్న హక్కులు కోల్పోయి కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు నిరాసులుగా మారి పొట్ట చేత పట్టుకొని పట్టణ ప్రాంతాలకు వలసలకు వెళ్లాల్సిన దుస్థితికి నెట్టివేయబడ్డారని ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్ల కాలంలో గిరిజనుల అభివృద్ధి సంక్షేమం కోసం లక్షల కోట్ల ఖర్చు చేశామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న ఆశించిన ఫలితాలు సాధించలేకపోతున్నామని విమర్శించారు. నేటికీ వేలాది గిరిజన తండాలు గూడేలకు కరెంటు రోడ్డు మంచినీరు పక్క గృహాలు వంటి కనిక సదుపాయాలు కల్పించలేకపోతున్నాయని విమర్శించారు. పాలక బూర్జో పార్టీలు ఎన్నికల సందర్భంలో అనేక హామీలు గుప్పించి అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఆదివాసి గిరిజనుల పట్ల మరింత వివక్షత పాటిస్తున్నాయని విమర్శించారు. కావున గిరిజనులు తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ డిజి నరసింహారావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, మండల నాయకులు కే. తావు నాయక్, మౌనిక, శాఖ కార్యదర్శి కందుల శ్రీరాములు, పార్టీ నాయకులు కే కుమార్ ,బట్టు జంగయ్య, భాస్కర్, రవి, గోపాల్ గిరిజనులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కాలనీ సమస్యలను పరిష్కరించండి

### కాలనీ సమస్యలపై వినతులు

**రాజేంద్రనగర్ మహా ;** మైలర్ దేవ్ పల్లి డివిజన్ప రిధిలోని లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డ్ మల్లన్న ప్రాంతానికి చెందిన కాలనీ వాసులు శనివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని కలిసి భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ లో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ లేదు, రోడ్డు విస్తరణ, సరిగ్గా లేదు, ఎన్నో సంవత్సరాల క్రితం ఉన్న స్తంభాలకు వైరింగ్ కూడా వేయలేదుని కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తెచ్చారు. సానుకూలంగా స్పందించన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి అతి త్వరలో సంబంధిత అధికారులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని బస్తి వాసులకు హామీ ఇచ్చారు. బిజెపి నాయకులు ఆడికే జనార్ధన్, డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, పద్మనాథ్, సాయి రెడ్డి, కిట్టు, నరేష్, రాకేష్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల బంధానికి ప్రతీక రాఖీ పండుగ



**రాజేంద్రనగర్ మహా ;** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్దేవ్పల్లి డివిజన్ పరిధి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా కాంగ్రెస్ నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి కి సోదరీ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మండల మాజీ అధ్యక్షులు చంద్రారెడ్డికి రాఖీ పండగ సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కి బిజెపి మహిళ నాయకులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



## మద్యం మత్తులో వాహనాలు నడపరాదు

### సీఐ నందీశ్వర్ రెడ్డి

**యాచారం, మహా:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని యాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం యాచారం మండలం మాల్ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... ప్రతి వాహనదారులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రంగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని అన్నారు. మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడప రాదని, అతివేగం, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉయ్యాల మధు, పోలీసు సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## 22వ వార్డు రతన్ కాలనీలో దొంగల బీభత్సం

### ఇంట్లో దొంగతనాలు పాల్పడిన దొంగలు ఐదు లక్షలనగదు, లాప్టాప్ చోరీ

### రంగంలోకి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్లూస్ టీం

**షాద్ నగర్, మహా:** షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు రతన్ కాలనీలో నివాసముంటున్న మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడ గ్రామానికి చెందిన అంకం వనజ వారి ఇద్దరి కూతుల్ల తో పాటు గత ఐదు రోజుల క్రితం పెద్ద కూతురు ఘట్కేసర్ లో బోనాల పండుగ ఉన్న సందర్భంగా అక్కడికి వెళ్లడం జరిగింది. ఇది గమనించిన దొంగలు ఇంటి తాళాన్ని విరగొట్టి ఇంట్లోకి జొరబడి బట్టలన్నింటినీ చిందరవందరగా వేసి ఇంట్లో ఉన్న ఐదు లక్షల నగదును, అదేవిధంగా లాప్ టాప్, ఒక సెల్ ఫోన్ దోచుకెళ్ళిపోయినట్లు ఇంటి యజమాని అంకం వనజ పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. రంగంలోకి క్లూజ్ టీం అదేవిధంగా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునేందుకు వారి నుంచి ఫిర్యాదు అందుకున్నట్లు తెలిపారు. అనుమానాస్పదంగా ఎవరైనా తి



రిగినట్లు కాలనీలో కనిపిస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం ఇయ్యాలని వారు తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.





## రాఖీ పండుగ సోదరి,సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**షాద్ నగర్, మహా:** రాఖీ పండుగ సోదరి,సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీకని,సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి వారికి అంత మంచి జరగాలని భగవంతుని కోరుకుంటారన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.రాఖీ పండుగ సందర్భంగా ఎమ్మెల్సి కార్యాలయం షాద్ నగర్ లో ఫరూక్నగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ మౌనికహరిక్రిష్ణ గౌడ్ మరియు నవీన్ రెడ్డి సోదరిమణులు వారి నివాసములో సురేఖ, సుస్మిత ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కి రాఖీ కట్టి అంత మంచి జరగాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు మరియు షాద్నగర్ నియోజకవర్గ అక్కా చెల్లెలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

### జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు కొమరం భీం

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరిదేవి




**ఆమనగల్లు, మహా:** కొమరం భీం గొప్ప పోరాట యోధుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రామేశ్వరిదేవి పేర్కొన్నారు. కొమరం భీం వర్ధంతి సందర్భంగా శనివారం కడ్తాల్ మండల కేంద్రంలోని మైసిగండి ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భీం విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు కొమరంభీం పోరాట పటిమను కొనియాడారు. భూమికోసం, భుక్తి కోసం నైజాం ప్రభుత్వాన్ని ఎదురించాడన్నారు. కొమరం భీం తన చిన్ననాటి నుంచే పోరుబాట పట్టారని, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం.. బానిసత్వపు సంకెళ్లు తెంచడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపయ్య, ఎచ్డబ్ల్యూఓ వి బాలరాజు, తదితర పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మంచిర్యాల, మహా :**

తెలంగాణ రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి (ఎనర్జీ) నవీన్ మిట్టల్, రెడ్ కో సి.ఎం.డి., ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం.డి, సింగరేణి కాలరీస్ సి.ఎం.డి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఇందు కొరకు రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్. ఓ. ఎఫ్. ఆర్. భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజుల లోగా సమర్పించాలని తెలిపారు. జిల్లాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అన్ని జిల్లాల కలెక్టర్లు వారంలోగా సంబంధిత వివరాలను ఎనర్జీ డిపార్ట్మెంట్ కు



పంపించాలని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాలలోని 6 లక్షల 17 వేల ఎకరాలలో సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఈ క్రమంలో 3 సంవత్సరాల లోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివరాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ పై వెళుతున్న వ్యక్తిని డీసీఎం వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి

**రాజేంద్రనగర్ మహా ;** బైక్పై వెళ్తున్న వ్యక్తిని, డీసీఎం వాహనం ఢీకొనడంతో, వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందిన ఘటన, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో శనివారం జరిగింది. రూరల్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల,, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండపల్లి గ్రామానికి చెందిన మంచర్ల సిద్ధులు, గీతా దంపతులు, సిద్ధులు తొండిపల్లి నుండి శంషాబాద్ బయలుదేరాడు. తొండుపల్లి బస్ స్టాప్ దగ్గరికి చేరుకోగానే డీసీఎం వాహనం అతివేగంతో నిర్లక్ష్యంగా వచ్చి బైక్ను ఢీకొట్టాడు. సిద్ధులు జాతీయ రహదారి 44 రోడ్డుపై పడిపోయాడు. తలకు చేతులకు తీవ్ర గాయాలై, సిద్ధులు అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య గీత, ఘటన స్థలానికి చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేసింది. డీసీఎం డ్రైవర్ రంజన్ సింగ్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపిస్తూ, తన భర్తను ఢీ కొట్టి చంపేశాడని అతని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ





**వరంగల్ మహా;** బీజేపీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయ కార్యదర్శి, జాతీయ కార్యవర్గ సభ్యులు బాల సుబ్రహ్మణ్యం కమర్సు కుమార్తె శ్రీబాల కమర్సు వివాహ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ పాల్గొని నూతన వధు వరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో త్రిపుర గవర్నర్ ఇంద్రాసిన రెడ్డి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమెందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ , వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బీజేపీ నేతలు, ముఖ్య నాయకులు, తదితరులు, పాల్గొన్నరు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**ఆమనగల్లు,మహా:** గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన కడ్తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం ఉదయం నాలుగు గంటల సమయంలో నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు కు చెందిన కుమ్మరి శివకృష్ణ (24) ద్విచక్ర వాహనంపై హైదరాబాద్ నుంచి ఆమనగల్లు వైపుకు వస్తుండగా కడ్తాల్ లోని రాఘవేంద్ర హోటల్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శివకృష్ణ ను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి తలకు బలమైన గాయం కావడంతో శివకృష్ణ మరణించినట్లు నిర్ధారించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడ్తాల్ సీఐ సి.హెచ్ గంగాధర్ తెలిపారు.

# ఘనంగా నూలు పూర్ణిమ గాయత్రీ ధారణ యజ్ఞం



**ఆమనగల్లు, మహా :** ఆమనగల్లు పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో శనివారం 39వ నూలు పూర్ణిమ గాయత్రి ధారణ యజ్ఞము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని శోభయమానంగా అలకరించారు.ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామి ఊరేగింపు, అఖండ భజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు,యజ్ఞాలను చేపట్టారు.అనంతరం ఆలయంలో గాయత్రీధారణ కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది.ఈ ఉత్సవాలను తిలకించడానికి పట్టణంలోని పద్మశాలీలు అధిక సంఖ్యలో తరలివచ్చి వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంగలి బాలకృష్ణయ్య, అప్పం శ్రీనివాస్, గాజుల శ్రీను,అవ్వారి శివలింగం,గాజుల సత్యనారాయణ, మామిడి శెట్టి రవి, చెరుకు రవి,అప్పం అలివేలు మన్నగిరి, ఎంగళి యాదగిరి, గుజ్జరి శ్రీను,గుర్రం సురేష్,గాజుల తిరుపతయ్య గుజ్జారి ప్రవీణ్, గుద్దేటి మహేష్, ఎంగళి, శ్రీధర్,శీను,అప్పం శివ గాజుల పుల్లయ్య, వనం యాదయ్య, గంజి శ్రీధర్,చెరుకు తిరుమలేష్, యాదమ్మ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ లో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



**ఆదిలాబాద్ మహా :** యువ నాయకులను ప్రోత్సహించేందుకు ఆవిర్భవించిందే యువజన కాంగ్రెస్ అని అదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అర్ఫత్ ఖాన్ అన్నారు. 1960లో స్థాపించిన "యువజన కాంగ్రెస్ కి తొలి అధ్యక్షురాలిగా ఇందిరా గాంధీ పని చేసారన్నారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనవాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవ భవన్ ఆవరణలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. దేశ యువతకు నాయకత్వం, సామాజిక సేవ అలవరచే దిశగా యూత్ కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. దేశాభివృద్ధికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్ దేశానికి ఎంతో మంది నేతలను అందించిందన్నారు. ప్రస్తుతమున్న ఎందరో ప్రజా ప్రతినిధులు ఒకప్పుడు యూత్ వింగ్ లో పని చేసిన వారేనన్నారు. నూతన యుగానికి యువజన కాంగ్రెస్ మార్గదర్శి గా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో అదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు నాహీద్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాకేష్, యువజన కాంగ్రెస్ నాయకులు మద్దున్ అహ్మద్, గౌతమ్ రెడ్డి, తాహిర్ ఖాన్, రవి, ఉదయ్, మోసిన్ పటేల్, ఫెరోస్, అయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



**ఆదిలాబాద్ మహా :** ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం అనేక మంచి పథకాలు తీసుకువచ్చిందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిన కుమరం భీం ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆయన ఆశయాలకనుగుణంగానే గిరిజనులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని కొమురం భీం, రాంజీ గోండ్ ,బిర్సాముండా విగ్రహాలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. అటు ఆదివాసీ గూడాలలో పోలీస్ మీకోసం కార్యక్రమాల ద్వారా పలు రకాల అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసినట్టు ఎస్పీ తెలిపారు. అందరి సమిష్టి కృషితో ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.

# జీఎంకు రాఖీ కట్టిన మహిళ ఉద్యోగులు



**మందమర్రి, మహా :** మందమర్రి ఏరియా జీఎం కార్యాలయం మహిళ ఉద్యోగులు రాఖీ పండుగను పురస్కరించుకొని స్థానిక జీఎం జి దేవేందర్ రెడ్డి కి రాఖీ కట్టి అన్న చెల్లెల బంధానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పండగగా జరుపుకుంటారని తెలిపారు. అన్నా, చెల్లెళ్లు, అక్కా ,తమ్ముళ్ల మధ్య వెలకట్టలేని బంధాలను రాఖి కట్టడం ద్వారా జరుపుకుంటారని పేర్కొన్నారు. అనుబంధాలను గుర్తు చేసే మధుర బంధమే రాఖీ పండగ అని కొనియాడారు. అమ్మలోని మొదటి అక్షరం అ ని.. నాన్నలోని రెండో అక్షరం న్న... ని కలిపి దేవుడి ఇచ్చిన బంధమే అన్న.. .అని అమ్మలోని ఆప్యాయత, నాన్నలోని బాధ్యతను తీసుకునే అన్న జీవితాంతం సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సోదరమణి మణికట్టుకు కట్టే రక్ష అని అన్నారు. సోదరసోదరీమణులు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగే రాఖీ అని, సోదరీ జీవితానికి ఎప్పుడూ రక్షగా ఉంటాను అని మాట ఇచ్చే రక్షా బంధన్ ను.. ఎప్పుడూ నీ రక్షణలో సోదరుడికి మాట రానీయక నడుస్తాను అని సోదరి మాట ఇచ్చే రోజు ఈ రక్షాబంధన్ అని అంతే కాకుండా కుల మతాలకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పండగ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సివిల్ ఎస్.ఇ రాము, ఏ.ఐ.టీ.యూ.సీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, జి.ఎం ఆఫీస్ పిట్ సెక్రటరీ గీతిక తదితరులు ఉన్నారు.

# కొమురం భీం స్ఫూర్తితో ముందుకెళ్దాం

- ఎన్నికలలో పలిమెల వాసుల సందేశం స్ఫూర్తి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**కాటారం, మహా :** కొమురంబీం వారసులుగా ముందుకు వెళ్లాలని, ఆయన స్ఫూర్తిని చాటాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొమురంభీం స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని మంథని మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కొయ్యూర్‌లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నేటి సమాజంలో నీతిగా నిజాయితీగా ఆదర్శంగా నిలిచేది ఒక్క ఆదివాసీ గిరిజనులు మాత్రమేనని, ఇందుకు పలిమెల మండలవాసులే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ముందుగా ఆదివాసీలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ప్రధాన కూడలిలోని కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ వాళ్లకు పన్ను ఎందుకు కట్టాలని, జల్ జంగిల్ జమీన్ అనే నినాదంతో పోరాటం చేశారని గుర్తు చేశారు. మల్హర్ మండలం లో ఆదివాసీలు ఉంటారని ఎవరూ ఊహించరని, కొమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని ఆయన వర్ధంతి, జయంతిలతో పాటు ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. నేను చదివేస్తే ఉన్న మతి పోతుందని, అన్నం పెట్టేవాళ్లకే సున్నం పెట్టే వాళ్లు తయారవుతున్న క్రమంలో పలిమెల వాసులు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఒక మంచి సందేశం ఇస్తారని, అలాంటి వాళ్లు ఆదర్శంగా నిలుస్తారని ఆయన అన్నారు. మల్హర్ మండలం కొయ్యూర్‌లో కొమురంభీం విగ్రహవిష్కరణ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మక్క తన ధైర్యాన్ని చాటిందని, పోలీసులను ఎదురొడ్డి నిలిచిందని, అలాంటివాళ్లను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభం రాఘవరెడ్డి, గోనె శ్రీనివాస్ రావు, ఎండి తాజొద్దీన్, గిరిజన నాయకుడు గొట్టం భూమయ్య పాల్గొన్నారు.

# సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం



**సిర్పూర్ మహా :** రాఖీ పౌర్ణమి జంధ్యాల పౌర్ణమి సందర్భంగా కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో, ఓల్డ్ కాలనీలోని శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ దేవాలయంలో శనివారం సామూహిక యజ్ఞోపవీత ధారణ మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకం, గాయత్రి హోమంతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ, పెద్ద ఎత్తున కులబాంధవులు పాల్గొని యజ్ఞోపవీతాలు ధరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వంగరి రవికుమార్, పొట్లబత్తిని సదానందం, సలహాదారులు గడదాసు శంకరయ్య, గాదె వెంకటయ్య, బంక వీరయ్య, సంయుక్త కార్యదర్శులు ఎక్కలదేవి వెంకటరాములు, భోగ సత్యనారాయణ, జగదేశ్వర్, ఎనగంటి వెంకటేశం, చిందం అశోక్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు రాఖీ కట్టిన కాంగ్రెస్ మహిళా నేతలు

**కాటారం, మహా :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కాటారం మండల కాంగ్రెస్ మహిళా నాయకులు శనివారం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా హిల్స్ లోని మినిస్టర్స్ క్వార్టర్ లో మంత్రి శ్రీధర్ బాబు స్వగృహంలో కాంగ్రెస్ మహిళా నేతలు జాడి మహేశ్వరి, ఎలుబాక సుజాత, శకుంతల, ఇతర మహిళలు శ్రీధర్ బాబుకు నుదుట కుంకుమ బొట్టు పెట్టారు. మంగళ హారతి ఇచ్చి ,రాఖీ కట్టి , స్వీట్లు తినిపించారు.



**దుద్దిల్ల శ్రీనుబాబు రాఖీ కట్టిన చిన్నారి ఆరెల్లి శ్రీకృతి**

టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు రాఖీ పౌర్ణమి శనివారం రోజున మంథని పట్టణంలోని సగృహం నందు పెద్దపెల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్ కూతురు ఆరెల్లి శ్రీకృతి రాఖీ కట్టి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదం తీసుకున్నారు.

# ఆదివాసీల జీవనంపై బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చిదినేపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ ఘనంగా నిర్వహించారు. జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత జెండా ఆవిష్కరణ చేశారు. సామ్రాజ్యవాదులైన బహుళ జాతి కంపనీలకు మధ్యబారతంలో అపారమైన ఖనిజ సంపదను దోచి పెట్టడం కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అడవిలో ఉన్న ఆదివాసులను అంతం చేస్తూ హింస నిర్బంధం కొనసాగిస్తున్నదని ఆకుల లలిత ఆరోపించారు. బస్తర్ ప్రాంతంతో 250 పోలీస్ క్యాంపులను ఏర్పాటు చేసి 8 లక్షల పారా మిలటరీ పోలీసు బలగాలు నిత్యం కుంబింగ్ లతో బూటకపు ఎన్కౌంటర్ల ద్వారా ఆదివాసులను చంపి వేస్తున్నారు. 2005 లో సల్వాజుడుం, 2009 లో ఆపరేషన్ గ్రీన్‌హంట్, 2015 లోఅపరేషన్ సమాధాన్, 24 లో అపరేషన్ కార్ పేరుతో 6నెలల పసిపాప మండ్లి సోడి నుంచి 60 సంవత్సరాల వృద్ధుల వరకు చంపివేస్తున్నారు. 13 నెలల కాలంలోనే 600 ఆదివాసి ప్రజలను ప్రభుత్వం చంపివేసింది. ఈ మానవ హింసను నివారించుటకు అదివాసుల జీవించే హక్కుకోసం దేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు, వామపక్ష పౌరులు, మేధావులు, ప్రజా తంత్ర దేశ భక్తులు అదివాసులకు మద్దతుగా నిలబడాలని లలిత విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల రాజు. జైనీ పోసక్క. గుంటని మైథిలీ. బాలాజీ. కమల. రమ. కోడీ గటమ్మా. పోలం లక్మి . సామీ కోమురక దయం ఎర్రయ. వెంకటమ్మ. రాకేష్ .రాజు. సిదు. తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి

## జిల్లా అదనపు కలెక్టర్ దిపక్ తివారీ



**ఆసిఫాబాద్ మహా :** ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు చాలా గొప్పవని. వాటిని కాపాడుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దిపక్ తివారీ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవాన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్. డీటీడీవో రమాదేవిలతో కలిసి పాల్గొని మాట్లాడారు ఆదివాసీ గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం మౌలిక వసతులు కల్పన తనవంతు కృషి చేస్తానన తెలిపారు. గిరిజన యువత విద్యా క్రీడల్లో రాణించి.. ఉన్నతస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అంతకుముందు జిల్లా నలుమూలల నుంచి భారీగా తరలివచ్చి ఆదివాసీ. గిరిజనులు. ఆదివాసీ భవాన్ నుంచి కేబీ చౌక్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలు ఆదివాసీ సంఘాల నాయకులు గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఇంట్లో రాఖీ పౌర్ణమి సందడి



**వరంగల్ మహా;** వీడిపోని బంధంగా సంతోషంలోనే కాదు కష్టం వచ్చినప్పుడు గుర్తుకువచ్చేవాళ్లు అన్నకు చెల్లి, అక్కకు తమ్ముడు మాత్రమే ఈ రక్త బందానికి ప్రతీకగా జరుపుకునే వేడుకే రక్షాబంధన్ అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని నరేందర్ నివాసంలో కులమతాలకు అతీతంగా రాఖీ పండుగ సందడి నెలకొంది. నరేందర్ నివాసానికి మహిళా కార్పొరేట్ల తో పాటు పెద్ద ఎత్తున మహిళలు, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాల్లు, చేరుకొని అన్నయ్య అంటూ నరేందర్ కు ఆప్యాయతతో స్వీట్లు తినిపించి రాఖీలు కట్టారు. అక్క లకు తమ్ముడిలా చెల్లెల్లకు అన్నయ్యలా వారి అనురాగాలకు ఉప్పొంగిపోయిన నరేందర్ వాణి దంపతులు సొంత ఆడబిడ్డల వలె వారికి పసుపు కుంకుమ స్వీటు తో పాటు పట్టు చీరలు అందజేశారు.

# ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ మహా;** ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి రాబోయే భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నర్సంపేట పట్టణంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాలు గిరిజన సాంప్రదాయాలు, నృత్యాలు చేస్తూ అమరవీరుల స్తూపం నుండి పాకాల రోడ్డు లోని కొమరం భీం విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్యఅతిథిగా విచ్చేసి కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికతను నేర్పింది ఆదివాసీలేనన్నారు. ప్రకృతిని దైవంగా భావించే సాంస్కృతి ఆదివాసి గిరిజనులదని అన్నారు. జిల్లాలోని 13 మారుమూల గిరిజన గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఫీవర్ సర్వే నిర్వహించడంతో పాటు గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారులు సందర్శించి పరిష్కార నిమిత్తం తన దృష్టికి తీసుకురావాలని గిరిజనుల హక్కులను రక్షిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ అభివృద్ధే రాజ్ గోండ్ లక్ష్యం






## సోయం బాపూరావు

**ఆదిలాబాద్ మహా :** ఆదివాసీల సమగ్రాభివృద్దే రాజ్ గోండ్ లక్ష్యమని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు అన్నారు. ఆదివాసీ జాతి కోసం పోరాటం చేసిన వీరుల త్యాగాలను చూసి ఐక్యరాజ్యసమితి ఆదివాసి దినోత్సవాన్ని గుర్తించిందని ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోయం మాట్లాడుతూ ఆదివాసీ జాతికి ఎవరు అన్యాయం చేస్తున్నారో చర్చించి మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలేవైతే ఉన్నాయో వాటిని ఆదివాసి ప్రజలకు తెలియచెప్పేందుకు కూడా ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజ్ గోండ్ సేవాసమితి ఇప్పుడు పుట్టుకొచ్చింది కాదని గతంలో కొట్నాక భీమ్రావు దీన్ని స్థాపించారన్నారు. రాజ్ గోండ్ సేవా సమితి ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ వచ్చిందన్నారు. ఇకపై కూడా ఆదివాసుల సమస్యలపై రాజ్ గోండ్ సేవాసమితి పోరాడుతుందన్నారు. వీరి వెంట రాష్ట్ర ఉపాధ్యక్షులు సేద్మకి ఆనంద్ రావు ,మరప భరత్ తదితరులున్నారు.

# ఉర్సు ఉత్సవాలపై సమీక్ష సమావేశం

## పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, దర్గా పీఠాధిపతి




**హన్మకొండ మహా;** ఈ నెలలో జరిగే కాజీపేట దర్గా ఉత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం కాజీపేట దర్గా అన్ని శాఖల అధికారాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దర్గా పీఠాధిపతి కుసురు పాషా, మాజీ కార్పొరేటర్ అబూబకర్, అధికారులు పాల్గొన్నారు.

# రైతులందరూ రైతు బీమా చేయించుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ మహా;** రైతులందరూ తప్పని సరిగా రైతు బీమా చేయించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఓ ప్రకటన లో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులందరికీ 5 లక్షల రూపాయల రైతు బీమా చేయిస్తున్నదని రైతులు 18 59 సంవత్సరములు (14081966 14082007 మధ్యలో పుట్టిన వారు) అర్హులని, కొత్తగా పాస్ బుక్ 0507 2025 వరకు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులందరూ అర్హులని అన్నారు. గత సంవత్సరం భీమా చేసుకున్నా రైతులు నామిని పేరు కానీ ఏదైనా కరెక్షన్స్ చేసుకోవాలనుకుంటే మండల వ్యవసాయ అధికారి వద్ద చేయించుకోవాలని అన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, నామిని ఆధార్ నంబరు, జిరాక్స్ ప్రతుల వివరాలు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా వ్యవసాయ అధికారికి ఆగస్టు 14వ తేదీ లోగా సమర్పించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.




## మినిమం బ్యాలెన్స్ రూ.50 వేలు ఉండాల్సిందే!

దేశంలో రెండవ అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం 'ఐసీఐసీఐ' (ICICI) సంచలన నిర్ణయం తీసుకుంది. మినిమమ్ బ్యాలెన్స్ రూ.50 వేలకు పెంచుతూ కీలక సవరణ చేసింది. 2025 ఆగస్టు 1 అమలులోకి వచ్చేలా.. సేవింగ్స్ ఖాతాలకు మినిమం మంత్లీ యావరేజ్ బ్యాలెన్స్ (MAB)ను గణనీయంగా పెంచుతున్నట్లు పేర్కొంది. ఐసీఐసీఐ బ్యాంక్ ప్రకారం.. మెట్రో, పట్టణ శాఖలలోని వినియోగదారులు మినిమం బ్యాలెన్స్ రూ. 50,000 నిర్వహించాలి. గతంలో ఈ బ్యాలెన్స్ రూ. 10,000గా ఉండేది. సెమీ అర్బన్ ప్రాంతాలలో వినియోగదారులు బ్యాలెన్స్ రూ. 5000 నుంచి రూ. 25వేలకు పెరిగింది. గ్రామీణ ఖాతాలను రూ. 2500 నుంచి రూ. 10,000కు పెంచింది. ఖాతాదారులు ఈ బ్యాలెన్స్ ఉండేలా చూసుకోకపోతే.. భారీ జరిమానాలు చెల్లించాల్సిందే. ఇదే బాటలో ఇతర ప్రైవేట్ బ్యాంకులు కూడా అడుగులు వేస్తే.. ఖాతాదారులు తమ ఖాతాల్లో వేల రూపాయలు ఉంచుకోక తప్పదు.

# బంగారం భయంతోనే కొంటున్నారా?



పెట్టుబడుల ప్రపంచంలో వారెన్ బఫెట్ అగ్ర స్థానంలో ఉన్నారు. అధిక రాబడులనిచ్చే స్టాక్స్ ఎంచుకునే చాతుర్యానికి పేరుగాంచిన బఫెట్ స్టాక్ మార్కెట్లో తిరుగులేని రారాజు. మరి ఆయన సంపద ఎంతనుకుంటున్నారు..? 140 బిలియన్ డాలర్లు. అంటే దాదాపు రూ.12 లక్షల కోట్లు. ఇంత భారీ సంపద ఉన్నా ఆయన దగ్గర రవ్వంత బంగారం కూడా లేదంటే నమ్ముతారా? బంగారంపై ఇన్వెస్ట్ చేసే విషయానికి వస్తే వారెన్ బఫెట్ చాలా క్లియర్ గా ఉంటాడు. ఆయనకు బంగారంపై ఎటువంటి పెట్టుబడులు లేవు. బంగారం వంటి ఆస్తుల్లో పెట్టుబడులు పెట్టకూడదనేది వారెన్ బఫెట్ గోల్డెన్ రూల్. తన వాల్యూ ఇన్వెస్ట్ మెంట్ స్ట్రాటజీకి బంగారం సరిపోదని కొన్నేళ్లుగా ఆయన చెబుతూ వస్తున్నారు. బఫెట్‌కు ఏకైక బంగారు పెట్టుబడి బారిక్ గోల్డ్ అనే గోల్డ్ మైనింగ్ కంపెనీలో ఉండేది. అది కూడా ఆయన అంతర్గత మనీ మేనేజర్లలో ఎవరైనా స్వతంత్రంగా పెట్టి ఉండవచ్చు. దాన్ని తర్వాత ఆరు నెలలోనే బఫెట్ విరిమించుకున్నారు.


**బఫెట్ దగ్గర బంగారం ఎందుకు లేదంటే..?**

బఫెట్ బంగారాన్ని ఉత్పాదకత లేని ఆస్తిగా భావిస్తారు. 'బంగారంలో రెండు ముఖ్యమైన లోపాలు ఉన్నాయి. అది పెద్దగా ఉపయోగం లేనిది అలాగే ఉత్పాదకత లేనిది' అని 2011లో వారెన్ తన షేర్ హోల్డర్లతో అన్నారు. బంగారానికి కొంత పారిశ్రామిక ఉపయోగం, ఆభరణాలుగా పనికొస్తుంది కానీ అంతకు మించి ఇంకేం లేదు. ఇది తప్పుడు పెట్టుబడి అనేది ఆయన అభిప్రాయం. 2011లో బఫెట్ ఈ వైఖరి తీసుకున్నప్పుడు 1,750 డాలర్లుగా ఉన్న ఔన్స్ బంగారం ప్రస్తుతం 3,350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంటే పద్నాలుగేళ్లలో బంగారం ధర రెట్టింపు అయింది. దీన్ని బట్టి బఫెట్ అభిప్రాయం తప్పని చాలా మందికి అనిపిస్తుంది. కానీ కాంపౌండ్ యాన్యువలైజ్డ్ గ్రోత్ రేట్ (సీఏజీఆర్) పరంగా చూస్తే ఇది కేవలం 5 శాతం మాత్రమే. ఇదే సమయంలో యూఎస్ స్టాక్స్ 14 శాతానికి పైగా సీఏజీఆర్ పెరిగాయి. కాబట్టి బంగారం విషయంలో బఫెట్ అభిప్రాయం కరెక్టే..

**బంగారం ధర పెరగడానికి భయమే కారణం**

పెట్టుబడిదారులకు వారెన్ బఫెట్ చెప్పే ప్రసిద్ధమైన మాట ఏమిటంటే 'ఇతరులు అత్యాశతో ఉన్నప్పుడు భయపడాలి.. ఇతరులు భయంతో ఉన్నప్పుడు ఆశ పడాలి'. బంగారం విషయంలో ఇదే వర్తిస్తుందంటాయన. బంగారం ధర పెరగడానికి భయమే కారణమనేది ఆయన అభిప్రాయం.

# ప్రపంచంలో ఎత్తైన భవనం..
## బుర్జ్ ఖలీఫా ఓనర్ ఎవరో తెలుసా?




ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం 'బుర్జ్ ఖలీఫా' గురించి దాదాపు అందరూ వినే ఉంటారు. అయితే అంతటి ప్రతిష్టాత్మక భవనాన్ని ఎవరు నిర్మించారు?, దాని ఓనర్ ఎవరు? అనే ఆసక్తికరమైన వివరాలు బహుశా కొంతమందికి తెలిసుండక పోవచ్చు. ఈ కథనం ఆ వివరాలు తెలుసుకుందాం. ప్రపంచంలో ఎత్తైన భవనం బుర్జ్ ఖలీఫా.. అత్యంత ఖరీదైన అపార్ట్‌మెంట్ భవనాల్లో కూడా ఒకటి. ఇందులో సింగిల్ బెడ్ రూమ్ అద్దె ఏడాదికి 150000 దిర్హామ్స్ నుంచి 180000 దిర్హామ్‌లు (రూ. 42 లక్షల కంటే ఎక్కువ). దీనిని (బుర్జ్ ఖలీఫా) దుబాయ్‌లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఎమ్మార్ ప్రాపర్టీస్ నిర్మించింది. ఈ కంపెనీ ఫౌండర్ 'మహమ్మద్ అలబ్బార్'. ఈయనే బుర్జ్ ఖలీఫా అసలైన యజమాని. ఎమ్మార్ ప్రాపర్టీస్ బుర్జ్ ఖలీఫాను మాత్రమే కాకుండా.. దుబాయ్ మాల్, దుబాయ్ క్రీక్ టవర్, దుబాయ్ ఫౌంటెన్ వంటి ఇతర ఐకానిక్ ప్రాజెక్టులను కూడా అభివృద్ధి చేసింది.

**బుర్జ్ ఖలీఫా వివరాలు**

బుర్జ్ ఖలీఫా ఎత్తు 829.8 మీటర్లు (2,722 అడుగులు). ఇందులో 163 అంతస్తులు ఉన్నాయి. 2004లో ప్రారంభమైన ఈ భవనం నిర్మాణం 2010కి పూర్తయింది. 95 కిలోమీటర్ల నుంచి కూడా కనిపించే ఈ భవనంలో 304 విలాసవంతమైన హోటల్ రూమ్స్, 900 హైఎండ్ అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ బిల్డింగ్ బయటివైపు శుభ్రం చేయడానికే సుమారు మూడు నెలల సమయం పడుతుందని సమాచారం.

# భారతీ ఎయిర్‌టెల్ బల్క్ డీల్..
## రూ. 11,227 కోట్ల షేర్ల విక్రయం




**న్యూఢిల్లీ:** మొబైల్ టెలికం రంగ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ ప్రమోటర్ సంస్థలలో ఒకటైన ఇండియన్ కాంటినెంట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఐసీఐఎల్) తాజాగా 0.98 శాతం వాటా విక్రయించింది. ఎన్ఎస్ఈ బల్క్‌డీల్ గణాంకాల ప్రకారం రెండు దశలలో 6 కోట్ల షేర్లు అమ్మివేసింది. ఒక్కో షేరుకి రూ. 1,870-1,872 ధరల శ్రేణిలో రూ. 11,227 కోట్లకు వాటా విక్రయించింది. అయితే కొనుగోలుదారుల వివరాలు వెల్లడికాలేదు. తాజా లావాదేవీ తదుపరి ఎయిర్‌టెల్‌లో ఐసీఐఎల్ వాటా 2.47 శాతం నుంచి 1.49 శాతానికి తగ్గింది. వెరసి మొత్తం ప్రమోటర్ల వాటా 51.25 శాతం నుంచి 50.27 శాతానికి దిగివచ్చింది. ప్రమోటర్లలో భారతీ టెలికం అత్యధికంగా 40.47 శాతం వాటా కలిగి ఉంది. వాటా విక్రయం నేపథ్యంలో ఎయిర్‌టెల్ షేరు ఎన్ఎస్ఈలో 3.3 శాతం క్షీణించి రూ. 1,860 వద్ద ముగిసింది.

# ఉమాంగ్ యాప్‌లో యూఏఎన్.. ఈపీఎఫ్ఓ కొత్త రూల్

ఉమాంగ్ యాప్‌లో యూఏఎన్ యాక్టివేషన్‌కు సంబంధించి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా యూఏఎన్ పొందడానికి, యాక్టివేట్ చేసుకునేందుకు ఫేస్ ఆథెంటికేషన్ టెక్నాలజీని తప్పనిసరి చేసింది. ఈ కొత్త ప్రక్రియ ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చింది. యూఏఎన్ అంటే యూనివర్సల్ అకౌంట్ నంబర్. ఈపీఎఫ్ఓ సభ్యులు అకౌంట్ బ్యాలెన్స్ చెక్ చేసుకునేందుకు, వివరాలను అప్డేట్ చేసేందుకు, ఈపీఎఫ్ నిధులను ఉపసంహరించుకునేందుకు, ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) వంటి పథకాల కింద ప్రయోజనాలు పొందడానికి యూఏఎన్ అవసరం. యూఏఎన్ యాక్టివేట్ చేయకుండా సభ్యులు ఈ ఆన్‌లైన్ సేవలను పొందలేరు.


**ఉమాంగ్ యాప్ గురించి..**

యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూ ఏజ్ గవర్నెన్స్ (ఉమాంగ్) అనేది ఒక ప్రభుత్వ యాప్. ఇది ఒకే ప్లాట్‌ఫామ్‌పై అనేక ఈగవర్నెన్స్ సేవలను అందిస్తుంది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (ఎంఈఐటీవై), నేషనల్ ఈగవర్నెన్స్ డివిజన్ (ఎన్ఈజీడీ) అభివృద్ధి చేసిన ఈ యాప్ ద్వారా పౌరులు కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వ సంస్థల సేవలను వినియోగించుకోవచ్చు. ఉమాంగ్ యాప్ ద్వారా ఈపీఎఫ్ఓ సభ్యులు ఇప్పుడు వారి యూఏఎన్‌ను జనరేట్ లేదా యాక్టివేట్ చేసుకోవచ్చు. బయోమెట్రిక్ రికార్డులను అప్డేట్ చేయవచ్చు. ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లకుండానే తమ స్మార్ట్‌ఫోన్ల నుండి నేరుగా వారి ఈయూఏఎన్ కార్డును డౌన్లోడ్ చేసుకోవచ్చు. అంతర్జాతీయ కార్మికులు, నేపాల్, భూటాన్ పౌరులకు తప్ప మిగతా ఉద్యోగులందరికీ ఆగస్టు 1 నుంచి ఉమాంగ్ యాప్ ద్వారా యూఏఎన్ జనరేషన్ లేదా యాక్టివేషన్‌కు ఆధార్ ఆధారిత ఫేస్ అథెంటికేషన్‌ను ఈపీఎఫ్‌వో తప్పనిసరి చేసింది.




# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

## ప్రధాని మోదీని స్వాగతించిన చైనా



**బీజింగ్:** ప్రధాని మోదీ త్వరలో చైనాలో పర్యటించబోతున్నారు. ఈ నెల 31న, వచ్చే నెల 1న చైనాలో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఎస్సీఓ సదస్సుకు నరేంద్ర మోదీని స్వాగతిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి గుయో జియాకున్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సదస్సు భాగస్వామ్యపక్షాలకు స్నేహపూర్వక, ఫలవంతమైన ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీఓ సభ్యదేశాలతోపాటు మొత్తం 20 దేశాల అధినేతలు సదస్సులో పాల్గొంటారని వెల్లడించారు.

## పుతిన్‌తో జిన్‌పింగ్ చర్చలు



**బీజింగ్:** చైనా అధినేత షీ జిన్‌పింగ్ శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో ప్రస్తుత పరిస్థితిని జిన్‌పింగ్‌కు పుతిన్ తెలియజేశారు. అలాగే రష్యా-అమెరికా మధ్య ఇటీవల జరుగుతున్న సంప్రదింపుల సారాంశాన్ని వివరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పుతిన్ త్వరలో భేటీ కాబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆయన చైనా అధ్యక్షుడితో మాట్లాడడం విశేషం. ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపాలని రష్యాపై ట్రంప్ ఒత్తిడి పెంచుతున్నారు. ఇదిలా ఉండగా, పుతిన్, జిన్‌పింగ్‌ల మధ్య వ్యక్తిగతంగా స్నేహ సంబంధాలున్నాయి. 2013 నుంచి వారి బంధం కొనసాగుతోంది. అమెరికాతోపాటు యూరప్ దేశాల ఆధిపత్యాన్ని సవాలు చేస్తూ వ్యతిరేకంగా వారిద్దరూ చేతులు కలిపారు. త్వరలో చైనాలో జరిగే ఎస్సీఓ సదస్సుకు పుతిన్ హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మదురో అరెస్టు బహుమతి రెట్టింపు
## రూ. 438 కోట్లు ఇస్తామన్న అమెరికా




**వాషింగ్టన్:** వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుకు సమాచారం ఇచ్చిన వారికి రూ.438 కోట్లు బహుమానంగా ఇస్తామని అమెరికా ప్రకటించింది. మదురోను ప్రపంచంలోనే అతి పెద్ద డ్రగ్ స్మగ్లర్‌గా అభివర్ణించింది. గతంలో రూ.250 కోట్లుగా ఉన్న బహుమతిని మళ్లీ పెంచినట్లు అమెరికా అటార్నీ జనరల్ పామ్ బోండీ ప్రకటించారు. మదురోకి డ్రగ్స్ స్మగ్లర్లతో నేరుగా సంబంధాలున్నాయని ఆమె ఆరోపించారు. మదురో, అతని సహచరులతో సంబంధం ఉన్న 30 టన్నుల కొకైన్‌ను డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డీఈఏ) స్వాధీనం చేసుకుందని, అందులో 7 టన్నులు మదురోకి చెందినవని అన్నారు. ఈ ఆరోపణలను వెనిజులా విదేశంగ మంత్రి ఇవాన్ గిల్ ఖండించారు. బహుమతి ప్రకటనను రాజకీయ ప్రచారంగా అభివర్ణించారు. తమ దేశ గౌరవం అమ్మకానికి లేదన్నారు. జెఫ్రీ ఎప్‌స్టీన్ కేసు వ్యవహారంలో విమర్శల నుంచి దృష్టి మళ్లించేందుకే బోండీ ఈ చర్య తీసుకున్నారని ఆయన ఆరోపించారు.

**మొదటి పదవీకాలం నుంచే..**

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మదురోపై చాలాకాలంగా విమర్శలు చేస్తున్నారు. తన తొలి పదవీకాలంలోనే మదురో, పలువురు ఉన్నతాధికారులపై డ్రగ్ ట్రాఫికింగ్, నార్కో టెర్రరిజం, అవినీతి ఆరోపణలు మోపారు. మదురో కొలంబియా రెబెల్ గ్రూప్ 'ఫార్క్'తో కలిసి కొకైన్‌ను అమెరికాకు పంపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ఆ సమయంలో మదురో అరెస్టుకు రూ.150 కోట్ల బహుమతిని ప్రకటించారు. బైడెన్ పాలనలో ఆ మొత్తాన్ని 250 కోట్లకు పెంచింది. 2024 జూలై 29న వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో నికోలస్ మదురో గెలిచారు. ప్రతిపక్ష అభ్యర్థి ఎడ్మండో గొంజాలెజ్‌పై విజయం సాధించారు. మూడోసారి అధ్యక్షపీఠాన్ని అధిష్టించారు. బస్సు డ్రైవర్ నుంచి రాజకీయవేత్తగా ఎదిగిన మదురో వివాదాస్పదంగా నిలిచారు. హ్యూగో చావెజ్ మరణం తరువాత 2013లో యునైటెడ్ సోషలిస్టు పార్టీ బాధ్యతలు తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలతో అమెరికా వెనిజులాపై ఆంక్షలు విధించింది. మదురోను అధ్యక్షుడిగా తిరస్కరించింది. అమెరికాతోపాటు యురోపియన్ యూనియన్, యూకే కూడా వెనిజులా చర్యలను ఖండించాయి. తమ దేశంలో తవ్వకాలు జరిపేందుకు అమెరికా చమురు దిగ్గజం చెవ్రాన్‌ను అనుమతించడంతో వెనిజులాపై కొన్ని ఆంక్షలను సడలించింది.

# గాజాపై పూర్తి నియంత్రణ.. నెతన్యాహు సంచలన నిర్ణయం





**టెల్అవీవ్:** గాజాను పూర్తిగా ఆక్రమించుకోవాలన్న వివాదాస్పద నిర్ణయాన్ని ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదించింది. శుక్రవారం జరిగిన రక్షణ కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై సుమారు 10 గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది. గాజాపై పూర్తి స్థాయి నియంత్రణ సాధించడమే తన లక్ష్యమని ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహూ తెలిపారు. ఆయన కార్యాలయం ఇందుకు సంబంధించి విడుదల చేసిన ప్రకటనలో ఆక్రమణ అనే మాటను వాడనప్పటికీ, వాస్తవానికి ఈ ప్రణాళిక ఉద్దేశం అదేనని తెలుస్తోంది. ఒక వైపు హమాస్ చెరలోని బందీల భద్రతపై బాధిత కుటుంబాలు, మరో వైపు మరింత మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయే ప్రమాదముందని అంతర్జాతీయంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ నెతన్యాహూ ప్రభుత్వం ఈ ప్రణాళికను ముందుకు తెచ్చింది. గాజాలో మూడొంతుల ప్రాంతం ఇప్పటికే ఇజ్రాయెల్ ఆర్మీ నియంత్రణలో ఉంది. అయితే, తాజా ప్రణాళిక ఇజ్రాయెల్‌ను అంతర్జాతీయంగా ఏకాకిగా మార్చే ప్రమాదముందని విశ్లేషకులు భావిస్తున్నారు. గాజాను పూర్తిగా ఆధీనంలోకి తెచ్చేందుకు కొన్ని నెలలపాటు పట్టే ఈ కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందనే విషయంలో స్పష్టత లేదు. అయితే, అక్టోబర్ 7వ తేదీ నాటికి గాజా సిటీని ఖాళీ చేయించాలని డెడ్‌లైన్ పెట్టుకుంది. నగరంలో ఆహార పంపిణీ నిలిపివేయడం, అక్కడి వారిని బలవంతంగా ఖాళీ చేయిండం ఈ ప్రణాళికలో భాగాలు. ఇందుకోసం వేలాది మంది అదనపు బలగాలను రంగంలోకి దింపాల్సి ఉంటుంది. ఇప్పటికే గాజాలో కరవు కాటకాలు, ఆకలి చావులకు కారణమవుతోందంటూ ఇజ్రాయెల్‌పై ఆగ్రహంతో ఉన్న పలు దేశాలు తాజా ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాయి.

**పలు దేశాల ఖండన..**

ఇజ్రాయెల్‌ది తప్పుడు నిర్ణయమని యూకే ప్రధాని స్టార్మర్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ సైనిక అవసరాలు తీర్చే రెండో అతిపెద్ద సరఫరాదారు జర్మనీ కూడా..మిలటరీ పరికరాలను ఇకపై విక్రయించబోమని స్పష్టం చేసింది. నెతన్యాహూ మాత్రం ఈ విషయంలో మనస్సు మార్చుకునే ఉద్దేశంతో లేరు. ఇజ్రాయెలీలు సైతం హమాస్‌తో ఒప్పందం కుదుర్చుకుని బందీలను త్వరగా బయటకు తీసుకురావాలనే కోరుకుంటున్నారు. అయితే, షరతులు పెట్టకుండా హమాస్‌పై ఒత్తిడి తెచ్చి, బందీలను విడుదల చేయించడమే లక్ష్యంగా నెతన్యాహూ గాజా పూర్తి నియంత్రణ అనే బెదిరింపునకు దిగారని భావిస్తున్నారు. దీనిని ట్రంప్ యంత్రాంగం సైతం వ్యతిరేకించలేదు. అతివాద పార్టీలతో ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్న నెతన్యాహూ అధికారంలో కొనసాగేందుకే ఈ సంక్షోభాన్ని వాడుకుంటున్నారన్న విశ్లేషణలూ ఉన్నాయి. ఇప్పటికే గాజాలోని 8 లక్షల మంది పాలస్తీనియన్లను బలవంతంగా ఉత్తరం నుంచి దక్షిణానికి, తిరిగి ఉత్తరాదికి ఖాళీ చేయిస్తూ, క్షేత్రస్థాయిలో దాడులు, వైమానిక నిఘాలతో ఆర్మీ అసహనంతో ఉంది. గాజాను నియంత్రణలోకి తెచ్చుకోవడమంటే మరింత ఊబిలోకి దిగడమేనని ఆర్మీ వర్గాలు అంటున్నాయి.

# '1929 నాటి మహా మాంద్యం చూస్తారు': ట్రంప్



**వాషింగ్టన్:** అమెరికా విధిస్తున్న సుంకాలపై పలు దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నప్పటికీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సుంకాల వాదనను పదేపదే సమర్థించుకుంటున్నారు. తాజాగా ఆయన అమెరికా విధిస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా కోర్టు తీర్పు ఇస్తే మరోమారు 1929 నాటి ఆర్థికమాంద్యం ఏర్పడుతుందని హెచ్చరించారు. ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా దాఖలైన కేసుపై యూఎస్ ఫెడరల్ సర్క్యూట్ అప్పీల్స్ కోర్టు త్వరలో తీర్పును వెల్లడించనున్న సమయంలో ట్రంప్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. అలాగే స్టాక్ మార్కెట్‌పై సుంకాల ప్రభావం సానుకూలంగా ఉండబోతున్నదని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో రాశారు. సుంకాల కారణంగా దాదాపు ప్రతిరోజూ కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. ఫలితంగా మన దేశం(అమెరికా) ఖజానాలోకి బిలియన్ డాలర్లు చేరుతున్నాయి. సుంకాల విధింపు దేశీయ తయారీని ప్రోత్సహిస్తుంది. ఆదాయపు పన్నుకు ప్రత్యామ్నాయంగా మారుతుందని ట్రంప్ పేర్కొన్నారు. సుంకాల కారణంగా అమెరికాకు ఇప్పటివరకు చూడని సంపద సమకూరనున్నదని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇటువంటి సంపద సృష్టి ప్రభావాన్ని అడ్డుకునేందుకు ఒక రాడికల్ వామపక్ష కోర్టు తీర్పు ఇస్తే, అంత పెద్ద మొత్తంలో ధనాన్ని, గౌరవాన్ని తిరిగి ఎప్పటికీ పొందలేమని ట్రంప్ పేర్కొన్నారు. మన దేశం విజయానికి, గొప్పతనానికి అర్థమైనదని, గందరగోళం, వైఫల్యం, అవమానానికి ఆస్కారం లేదని ట్రంప్ పేర్కొన్నారు. దేవుడు అమెరికాను ఆశీర్వదిస్తున్నాడు అని ట్రంప్ తన 'ట్రూత్'లో రాశారు. చైనా, కెనడా,మెక్సికో తదితర దేశాలు అమెరికా విధించిన సుంకాలపై కోర్టును ఆశ్రయించాయి. ఈ తరహా సుంకాల విధింపునకు అధ్యక్షుడు ట్రంప్ అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ)ను ఉపయోగించడంపై ఈ కేసు దృష్టి సారించనుంది. ఒక వేళ ఈ కేసులో ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పువస్తే, కొత్త సుంకాల అమలుకు అంతరాయం ఏర్పడుతుంది. అయితే ఈ విధంగా ఓడిపోయిన పార్టీ తరువాత సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. 1929లో తలెత్తిన మహా మాంద్యం.. ఆధునిక చరిత్రలో తీవ్రమైన ఆర్థిక మాంద్యాలలో ఒకటి. ఇది యునైటెడ్ స్టేట్స్ లో ప్రారంభమై, ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. పారిశ్రామిక ఉత్పత్తి, ధరలు, వాణిజ్యం గణనీయంగా పడిపోయాయి. లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారు. బ్యాంకులు మూతపడ్డాయి. ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పేదరికం తాండవించింది.





## రీఎంట్రీ ఇస్తున్న వడ్డే నవీన్.. టైటిల్ ఇదే!




ఒకప్పటి హీరో వడ్డే నవీన్ వెండితెరపై కనిపించి చాలాకాలమే అవుతోంది. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత అతడు బిగ్‌స్క్రీన్‌పై రీఎంట్రీ ఇస్తున్నాడు. వడ్డే క్రియేషన్స్ అంటూ ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించాడు. తన బ్యానర్‌లోనే హీరోగా ఓ సినిమా చేస్తున్నాడు.

**త్రిమూర్తులు**

ఈ చిత్రానికి త్రిమూర్తులు అని టైటిల్ ఫిక్స్ చేశాడు. ఆగస్టు 9 రాఖీ పండగ సందర్భంగా త్రిమూర్తులు నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో వడ్డే నవీన్ ఖాకీ చొక్కా ధరించి, లాఠీ పట్టుకుని సీరియస్‌గా కాకుండా సరదాగా నవ్వుతూ కనిపిస్తున్నాడు. రాశీ సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. కమల్ తేజ నార్ల దర్శకత్వం వహిస్తున్నాడు.

**అప్పట్లో సెన్సేషన్**

ప్రముఖ నిర్మాత వడ్డే రమేశ్ కుమారుడిగా నవీన్ తెలుగు తెరకు పరిచయమయ్యాడు. కోరుకున్న ప్రియుడు సినిమాతో కథానాయకుడిగా ఎంట్రీ ఇచ్చాడు. రెండో సినిమా పెళ్లితో నవీన్‌కు పెద్ద హిట్ పడింది. మనసిచ్చి చూడు, స్నేహితులు, చెప్పాలని ఉంది, చాలా బాగుంది, మా ఆవిడ మీద ఒట్టు మీ ఆవిడ చాలా మంచిది వంటి పలు చిత్రాల్లో నటించాడు. వడ్డే నవీన్.. చివరగా 2016లో ఎటాక్ చిత్రంలో కనిపించాడు.



## రెండు వారాలు దాటినా సరే అదే జోరు

రీసెంట్ టైంలో ఏ కొత్త సినిమా అయినా సరే వారం రోజులు నిలబడటమే గ్రేట్ అన్నట్లు తయారైంది. ఎందుకంటే స్టార్ హీరోల చిత్రాలు కూడా పట్టుమని పదిరోజులు ఆడట్లేదు. అలాంటిది ఓ యానిమేటెడ్ మూవీ.. రిలీజై రెండు వారాలు దాటిపోయినా సరే ఫుల్ జోరు చూపిస్తోంది. అవును ఇప్పటివరకు చెప్పింది 'మహావతార నరసింహ' గురించే. ఇప్పుడు ఈ చిత్రం మరో రికార్డ్ సృష్టించింది. సలార్, కేజీఎఫ్ నిర్మించిన హొంబలే సంస్థ నుంచి వచ్చిన లేటెస్ట్ సినిమా 'మహావతార నరసింహ'. మనలో చాలామందికి తెలిసిన నరసింహా స్వామి కథతో ఈ చిత్రాన్ని పూర్తిగా వీఎఫ్ఎక్స్‌లో తీశారు. జూలై 25న పాన్ ఇండియా వైడ్ రిలీజైంది. ఎలాంటి పబ్లిసిటీ లేకుండా థియేటర్లలోకి వచ్చింది గానీ తర్వాత మాత్రం రోజురోజుకి కలెక్షన్స్ పెంచుకుంటూ పోతోంది. ఇప్పటివరకు 15 రోజులు కాగా ఏకంగా రూ.150 కోట్ల మేర వరల్డ్ వైడ్ కలెక్షన్స్ సాధించి సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసింది. ఇప్పటివరకు బుక్ మై షోలో 3.6 మిలియన్ల టికెట్స్ అమ్ముడుపోయాయి. అలానే కన్నడ నుంచి ఓ యానిమేటెడ్ మూవీకి ఈ రేంజ్ వసూళ్లు రావడం ఇదే తొలిసారి. ఈ మేరకు హోంబలే సంస్థ ట్వీట్ కూడా చేసింది. ఒరిజినల్‌గా కన్నడ భాష నుంచే దీన్ని తెరకెక్కించినప్పటికీ కన్నడ, తమిళ, మలయాళంలో పెద్దగా వసూళ్లు రాలేదు. తెలుగు, హిందీ నుంచి మాత్రం దాదాపు కలెక్షన్ వచ్చినట్లు తెలుస్తోంది. దీనితోపాటు రిలీజైన 'హరిహర వీరమల్లు' ఇప్పటికీ సైలెంట్ అయిపోగా.. ఈ మూవీ వచ్చిన వారం తర్వాత రిలీజైన 'కింగ్డమ్' కూడా బాక్సాఫీస్ దగ్గర నెమ్మదించింది. 'కూలీ', 'వార్ 2' రిలీజైన తర్వాత ఈ మూవీ జోరు తగ్గుతుందేమో చూడాలి?

## సెట్‌లో కోచ్ సూచనలతోనే..



తెలుగు సినిమా ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఉత్తరాది భామల్లో టాప్‌లో ఉంటుంది తమన్నా బాటియా. రెండు దశాబ్దాల కెరీర్‌లో తను ఏ సినిమాకు సైన్ చేసినా నో కిస్ నిబంధన ఉండటం చాలా మందికి తెలియని విషయం తెలిసిందే. సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఏ సినిమాలో కోసం లిప్ లాక్ సీన్లలో నటించలేదు. లస్ట్ స్టోరీస్ సినిమాతో ఆ రూల్‌ను పక్కన పెట్టేసింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ బోల్డ్ సన్నివేశాల్లో కనిపిస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. అయితే సన్నిహిత సన్నివేశాల్లో నటించే విషయంపై తొలిసారి తన స్పందనను తెలియజేసింది మిల్కీ బ్యూటీ. ఓ నటిగా బలమైన కంటెంట్ ఉన్న సినిమాల్లో తప్పనిసరి అయిన బోల్డ్ సీన్లు, సన్నిహిత సన్నివేశాల్లో నటించే అంశంలో తనకు తాను పరిమితులు విధించుకున్నట్టు చెప్పింది తమన్నా. బోల్డ్ సన్నివేశాలు పూర్తిగా ఫేక్. ప్రతీ సన్నిహిత సన్నివేశాన్ని సెట్‌లో కోచ్ పర్యవేక్షణలో చిత్రీకరణ చేస్తారు. అలాంటి సీన్లలో నటించేటప్పుడు మేల్ కోస్టార్లకు కొన్ని ప్రాంతాల్లో టచ్ చేయొద్దని కోచ్ ప్రత్యేక సూచనలు ఇస్తారని చెప్పుకొచ్చింది. అంతేకాదు అలాంటి సన్నివేశాలు సెట్‌లో అందరూ ఉండగానే సరైన సూచనలతో చాలా జాగ్రత్తగా షూట్ చేస్తారు. ప్రతీ కదలికను డ్యాన్స్ స్టెప్పులను కొరియోగ్రఫీ చేసినట్టుగా షూట్ చేస్తారంటూ చెప్పుకొచ్చింది. తమన్నా చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది ఓదెల 2 సినిమాతో ప్రేక్షకులను పలుకరించిన ఈ భామ ప్రస్తుతం 4 హిందీ సినిమాలను లైన్‌లో పెట్టింది.

## అది నా బలహీనత అనుకుంటారు



నేషనల్ క్రష్ అయినా కూడా రష్మిక మందన్నాకు ట్రోలింగ్ తప్పలేదు. అయితే దానిని ఆమె ఎదుర్కొన్న తీరు గురించి మాత్రం అందరూ తెలుసుకోవాల్సిందే. తన కెరీర్‌లో చాలా నెగటివ్ పీఆర్, ట్రోల్స్‌ను ఆమె ఎదుర్కొంది. చిన్న వయసులో నిశ్చితార్థం రద్దు కావడం, అధికారికంగా అనౌన్స్ చేయని ఒక లవ్ స్టోరీ, ఆమె పాత్రల ఎంపిక.. ఇవన్నీ గాసిప్స్‌కు కారణమయ్యాయి. 'స్నాప్ విత్ స్టార్స్' అనే కార్యక్రమంలో రష్మిక ఈ నెగటివిటీ, తన దయాగుణాన్ని నటన అని ఎందుకు అంటారనే దానిపై మాట్లాడింది.

**ట్రోల్స్‌పై రష్మిక మందన్న ఏమందంటే?**

ఈ రోజుల్లో దయాగుణాన్ని నటనగా, బలహీనతగా భావిస్తున్నారని, అందుకే తాను ఎంత ఎమోషనల్, నిజాయితీగా ఉన్నానో బయట చూపించడానికి భయపడుతున్నానని రష్మిక చెప్పింది. "నేను చాలా ఎమోషనల్, నిజాయతీ గల వ్యక్తిని అని నాకు తెలుసు. కానీ నేను ఆ నిజాయతీని చూపించలేను. ఎందుకంటే దయాగుణం నటన అని, బలహీనత అని ప్రజలు అనుకుంటారు. 'ఆమె కెమెరాల కోసమే అలా చేస్తోంది' అని అంటారు. ఎంత నిజాయితీగా ఉంటే, అంతగా దానిని అంగీకరించరు" అని రష్మిక అభిప్రాయపడింది. అందరి పట్ల దయగా ఉండటం వల్ల తనకు ఏమీ లభించదని, కానీ ఇది తాను ప్రతిరోజు తనకు తాను చేసుకునే ఓ ఎంపిక అని స్పష్టం చేసింది.

**కాస్త ఊపిరి తీసుకోనివ్వండి**

తాను చాలా నెగటివ్ పీఆర్, ట్రోలింగ్‌లను ఎదుర్కొన్నానని, ఎదుగుదల కోసం మరొకరిని 'ఊపిరి ఆడకుండా చేయాల్సిన' అవసరం లేదని రష్మిక అభిప్రాయపడింది. "నేను చాలా నెగటివ్ పీఆర్, ట్రోలింగ్‌లను ఎదుర్కొన్నాను. మీరు దయగా ఉండలేకపోతే, ఏమీ మాట్లాడకుండా ఉండండి. ఎదుటి వ్యక్తులను కాస్త ఊపిరి తీసుకోనివ్వండి. ఎందుకు వాళ్లను ఇబ్బంది పెట్టాలి? ఎందుకు ఎదుగుదల కోసం ఇతరులను అడ్డుకోవాలి? వద్దు, మనమందరం కలిసి ఎదుగుదాం. ప్రపంచం చాలా పెద్దది, మనందరికీ చోటు ఉంది" అని రష్మిక అనడం విశేషం. ఈ నెగటివిటీ నుంచి కోలుకోవడం ఒక 'లూప్'లో చిక్కుకున్నట్లు అనిపిస్తుందని, ఏదో ఒక సంఘటన మళ్లీ జరుగుతూనే ఉంటుందని కూడా ఆమె చెప్పింది.

**రష్మిక ఈ మధ్యకాలంలో ఇలా..**

రష్మిక మందన్నా కొన్నేళ్లుగా వరుస బ్లాక్‌బస్టర్లతో నేషనల్ లెవెల్లో పెద్ద స్టార్ గా ఎదిగిపోయింది. ఇక ఈ ఏడాది ఆమె లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన 'ఛావా'లో మహారాణి యశుబాయిగా.. ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ హీరోగా వచ్చిన 'సికందర్'లో సైశ్రీ రాజ్‌కోట్‌గా, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన తెలుగుతమిళ మూవీ 'కుబేర'లో సమీర పాత్రల్లో నటించింది. ఈ సినిమాలో ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. ఆమె త్వరలో హిందీ చిత్రం 'థామ', తెలుగు చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'లలో నటించనుంది.

## 50 క్రాస్ చేసిన మహేశ్.. భార్య క్యూట్ విషెస్



తెలుగు హీరో మహేశ్ బాబు.. 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలోనే టాలీవుడ్ సెలబ్రిటీలు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. మరోవైపు మహేశ్ భార్య నమ్రత కూడా క్యూట్ అండ్ లవ్లీ విషెస్ చెప్పింది. తనకు బలం, సర్వస్వం నువ్వే అని చెబుతూ ఫ్యామిలీ ఫొటోని పంచుకుంది. ఈ పోస్ట్‌కి మహేశ్ ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. దాదాపు 25 ఏళ్లుగా సినిమాలు చేస్తున్న మహేశ్ బాబు.. తన నటనతో పాటు వ్యక్తిగతంగానూ ఎంతోమంది అభిమానుల్ని సంపాదించుకున్నారు. ఈ క్రమంలో చాలామంది పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతున్నారు. అలానే థియేటర్లలో రీ రిలీజ్ అయిన 'అతడు' చూసి ఎంజాయ్ చేస్తున్నారు. మిగతా వాళ్లు విషెస్ చెప్పడం సంగతి చెప్పడం కంటే మహేశ్‌కి భార్య నమ్రత తన విషెస్ చెప్పడం ప్రత్యేకంగా నిలిచింది.

'నా జీవితాన్ని ఓ అందమైన కలలా మార్చిన మనిషికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నా లవ్, నా బలం, నా సర్వస్వం. ఎప్పటికీ నిన్నే ప్రేమిస్తుంటా మహేశ్' అని నమ్రత తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. మరోవైపు మహేశ్ పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి మూవీ నుంచి చిన్న అప్‌డేట్ కూడా వచ్చింది. నవంబర్‌లోనే సినిమా నుంచి కీలక అప్‌డేట్ ఇస్తామని, అప్పటివరకు వెయిటింగ్ తప్పదు అని ఓ పోస్టర్ రిలీజ్ చేశారు.

## తెలుగు సినిమాకు గర్వకారణం

### మహేశ్ బాబుకు మెగా శుభాకాంక్షలు



టాలీవుడ్ ప్రిన్స్ మహేశ్ బాబు నేడు 50వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ప్రతి ఒక్కరి జీవితంలో 50 ఏళ్ల వేడుక చాలా ప్రత్యేకమైనది. దీంతో ఇండస్ట్రీలోని చాలామంది సెలబ్రిటీలు ఆయనకు విషెస్ చెబుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకుంటున్నారు. ఈ క్రమంలో పలు సినీ నిర్మాణ సంస్థలు కూడా మహేశ్‌కు శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్‌లు పెడుతున్నాయి. మరోవైపు 'అతడు' రీ రిలీజ్ సందర్భంగా థియేటర్లలో వద్ద అభిమానులతో సందడి వాతావరణం నెలకొంది.

'నా ప్రియమైన మహేశ్ బాబుకు 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెలుగు సినిమాకు గర్వకారణం. అతీంద్రియాలను జయించాలని నిర్ణయించుకున్నారు. ప్రతి సంవత్సరం గడిచేకొద్దీ మీరు చిన్నవారవుతున్నట్లు కనిపిస్తోంది. మీకు అద్భుతమైన సంవత్సరం కానుంది. ఎన్నో సంతోషాలను తీసుకొస్తుంది.'.. చిరంజీవి

ప్రియమైన మహేశ్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ రోజు నీకు 50 ఏళ్లు నిండుతాయి. కానీ, నువ్వు ఎప్పటికీ నా చిన్నోడివే. నీ జోక్స్, ప్రేమ ఎప్పటికీ చాలా మంది హృదయాలకు చేరువ అవుతుంది. నిజంగా నీలాంటి వారు ఎవరూ లేరు. ఎప్పటికీ నవ్వుతూ ఉండు. #SSMB29లో ప్రపంచం నీ మాయాజాలాన్ని చూసే వరకు నేను వేచి ఉండలేను!.. వెంకటేశ్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com